నిండుకుండలా మారిన జోగంపల్లిలోని చలివాగు ప్రాజెక్టు



ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

వరంగల్ రూరల్

16

సోమవారం 21, ఆగస్టు 2017

ముంచెత్తిన వానలు

- అలుగుపోస్తున్న చెరువులు, కుంటలు
- నిండిన చలివాగు ప్రాజెక్టు
- పాకాల సరస్సులోకి 20.9అడుగుల నీరు
- దుగ్గొండి మండలంలో అధిక వర్షపాతం
- ఆనందంలో జిల్లా రైతాంగం
- కటాక్షపురం చెరువు మత్తడితో రాకపోకలకు అంతరాయం
- ఎడతెగని వర్షాలతో పలుచోట్ల ఇళ్లు నేలమట్టం.. పంటల ధ్వంసం

కొండాపూర్‌లో నష్టపోయిన పంటలను పరిశీలిస్తున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రేవూరి ప్రకాశ్‌రెడ్డి



జిల్లాలో కురుస్తున్న వానలు ప్రజలను అతలాకుతలం చేస్తున్నాయి. ఈ వర్షాలతో కొన్ని మండలాల్లో పంటలు ధ్వంసమయ్యాయి. మరికొన్ని చోట్ల ఇళ్లు నేలమట్టమయ్యాయి. అలాగే చెరువులు, కుంటలు మత్తళ్లు పోస్తు న్నాయి. జోగంపల్లిలోని చలివాగు ప్రాజెక్టు నిండింది. జోగంపల్లి-కొప్పుల మధ్య ఉన్న లోలెవల్ వంతెనపై నుంచి మత్తడినీరు ప్రవహిస్తుండడంతో రాక పోకలు నిలిచిపోయాయి. ఖానాపురం మండలంలోని పాకాల సరస్సులోకి 20.9అడుగులకు నీరు చేరింది. ఆత్మకూరు మండలంలోని కటాక్షపురం పెద్ద చెరువు మత్తడి పడుతుండడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అయితే వరుస వర్షాలతో రైతులు మాత్రం హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా, పత్తి, మొక్కజొన్న పంటలకు జీవం పోసినట్లు అయింది.

వివరాలు : 16లో..

- ఆంధ్రజ్యోతి, వరంగల్ రూరల్



కటాక్షపురం చెరువు మత్తడిలో పడిన వ్యక్తిని తీసుకొస్తున్న పోలీసులు



మత్తడి పడుతున్న కటాక్షపురం చెరువు



చెన్నారావుపేట మండలం గుర్రాలగండి రాజపల్లిలో కూలిన ఇల్లు



- తమ భవితవ్యాన్ని తేల్చాలని అధికారులకు మొర
- పదోన్నతుల వ్యవహారంలో నాన్చుడు వైఖరిపై అసంతృప్తి
- సామూహిక సెలవులకు సిద్ధమైనట్లు సమాచారం
- పోలీసుశాఖలో చర్చోపచర్చలు

వరంగల్ రేంజ్ సీఐల.. అంతర్మథనం

సెంటర్ స్ప్రెడ్‌లో...

అక్షరాలా 27 ఏళ్లుగా అంకితభావంతో విధులు నిర్వర్తించినా పదోన్నతులు దక్కకపో వడంపై 1991 బ్యాచ్ ఎస్సైలు తీవ్ర అసంతృప్తి వెళ్లగక్కుతున్నారు. తామంతా ప్రస్తుతం సీఐ హోదాకే పరిమితమవగా, తమకంటే జూనియర్‌లు అడిషనల్ ఎస్పీ, నాన్ క్యాడర్ ఎస్పీలయ్యారని వారు ఆరోపిస్తున్నారు.. ఎందుకీ వివక్ష అని ప్రశ్నిస్తున్నారు.. చాలామంది సీఐలకు ఆరు నెలల క్రితం డీఎస్పీలుగా పదోన్నతులిచ్చి ఇప్పటికీ జీవో జారీ చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రిటైర్మెంట్‌కు దగ్గరపడిన తమకు ఇంకెప్పుడు ప్రమోషన్లు ఇస్తా రంటూ రెండురోజుల క్రితం పోలీసు ఉన్నతాధికారులను కలిసి మొరపెట్టుకున్నారు 1991 బ్యాచ్ వరంగల్ రేంజ్ సీఐలు. రాష్ట్ర హోంమంత్రిత్వ శాఖ స్పందించకుంటే మూకుమ్మడి సెల వులకూ సిద్ధమైనట్లు తెలుస్తోంది.

- వరంగల్ అర్బన్ క్రైం

సమస్యల వల్లి.. దేశాయిపల్లి

- అధ్వానంగా రోడ్లు
- డ్రైయినేజీలు లేక లోపిస్తున్న పారిశుధ్యం
- గ్రామం నుంచి ఎటుపోవాలన్నా నరకయాతనే!
- గతంలో చేసిన పనుల్లో లోపించిన నాణ్యత



వివరాలు : 4లో..

భారీ వర్షాలకు పొంగుతున్న చెరువులు



మత్తడి పోస్తున్న పరకాల పెద్ద చెరువు

మత్తడి పోస్తున్న పరకాల పెద్ద చెరువు

పరకాల: నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పరకాల పెద్ద చెరువు ఆదివారం మత్తడి పోస్తోంది. 400 ఎకరాలకు పైగా వరి పంటలకు సాగునీరు అందించడమే కాకుండా పరకాల ప్రజల నీటిదాహాన్ని తీర్చేందుకు కూడా చెరువు నీరు ఉపయోగపడుతోంది. చలివాగులోని చెక్‌డ్యాంలో నీటి శాతం తగ్గినప్పుడల్లా చెరువు నీటిని చలివాగులోకి విడుదల చేసి కరెంట్ మోటార్ల ద్వారా పంపింగ్ చేస్తూ ఫిల్టర్ చేసి నల్లాల ద్వారా పట్టణానికి నీటిని అందిస్తారు. చెరువు నీటితో కలకలలాడుతుంటే ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఆత్మకూరు: మూడు రోజులుగా విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు, కుంటలు పొంగి పొర్లుతున్నాయి. ఆదివారం మండలంలోని కటాక్షపురం జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న పెద్ద చెరువు మత్తడి పడడంతో వరంగల్ నుంచి ఏటూర్‌నాగారం, రాజమండ్రి వైపు వెళ్లే వాహనదారులు అదుపుతప్పి చెరువులో పడిపోతున్నారు. రాయకుంట చెరువుకు గండి పడడంతో చెరువులోని నీరంతా వృధాగా బయటకు వెళ్తుంది. ఆత్మకూరు నుంచి శాయంపేటకు ఇటీవల వేస్తున్న బీటీ రోడ్డు వర్షానికి కొట్టుకు పోయింది. ఇళ్లల్లోకి చేరిన నీరు రెండు రోజుల నుంచి బయటకు వెళ్లక పోవడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. మరో రెండు రోజులు ఇలాగే వర్షం కొనసాగుతే చెరువుల కట్టలు తెగే ప్రమాదం పొంచివుంది. ఆయకట్టు రైతులు చెరువులు నిండడంతో ఆనందంతో పాటు చెరువులు ఎక్కడ తెగిపోతాయోనని భయాందోళనకు గురవుతున్నారు.

పెద్ద చెరువును పరిశీలించిన ఇనగాల..

కటాక్షపురం పెద్ద చెరువు మత్తడి పడడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారన్న విషయాన్ని తెలుసుకున్న పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఇనగాల వెంకట్రాం రెడ్డి కటాక్షపురం చెరువును పరిశీలించారు. వాహనదారులకు ఇబ్బందులు కలుగకుండా పోలీసులకు సమాచారం అందించడంతో చెరువు కట్ట వద్దకు పోలీసులు చేరుకున్నారు. అలాగే సీఐ శ్రీనివాస్ పెద్ద చెరువును పరిశీలించేందుకు వెళ్లగా వాహనదారుడు అదుపుతప్పి అందులో పడిపోయాడు. చాకచక్యంగా ఆయనను రక్షించారు. చెరువుకు ఇరువైపులా పోలీసు బందోబస్తును ఏర్పాటుచేశారు. మత్తడి గంట గంటకు పెరగడంతో వాహనాల రాకపోకలను నిలిపివేసి గూడెప్పాడ్ నుంచి పరకాల మీదుగా ఏటూర్‌నాగారానికి మళ్లించేందుకు ఏర్పాట్లను చేస్తున్నారు.



వర్షానికి దెబ్బతిన్న ఆత్మకూరు నుంచి తిరుమలగిరి రోడ్డు

శాయంపేటలో..

శాయంపేట: మండలంలోని పెద్దకోడెపాక గ్రామంలో మాచర్ల రవి ఇంటి ప్రాంగణంలో భారీగా నీళ్లు ఎగసిపడుతున్నాయి. ఈ వరద నీళ్లంతా ముసలమ్మ కుంటలోకి చేరుతున్నాయి.మిషన్ భగీరథ పథకం కింద పరకాల నియోజకవర్గానికి నీటిని సరఫరా చేయడానికి చలివాగు ప్రాజెక్టు నుంచి ఇంటెక్‌వెల్ నిర్మాణం చేసి చంద్రగిరి గుట్టలకు పైప్‌లైన్ వేశారు. అయితే భారీ వర్షానికి పైప్‌లైన్‌లోకి వరద నీరు చేరుతుండటంతో దేవాదుల పైప్‌లైన్ లీకేజీ తరహాలో నీళ్లు ఎగసిపడుతున్నాయి. మిషన్ భగీరథ పైప్‌లైన్ గేట్‌వాల్ లాక్ చేసేందుకు సంబంధిత అధికారులు అక్కడి చేరుకుని పరిశీలించారు.

దోప్పోనిచెర్వు తెగి నీరు ప్రవహిస్తున్న దృశ్యం.(ఇన్‌సెట్‌లో)గండి



దోప్పోని చెర్వు కట్టకు గండి...

నల్లబెల్లి: మండలంలో రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు శనిగరం శివారులోని దోప్పోనిచెర్వు మిట్టతూము సమీపంలోని కట్టకు గండి పడింది. దీంతో నీరు రుద్రగూడెం శివారు ఎర్రకుంటలోకి చేరుకుంటుంది. అధికారులు తక్షణమే స్పందించి గండిని పూడ్చివేయాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు. ఇదిలా ఉంటే మిషన్ కాకతీయ రెండో ధఫాలో దోప్పోనిచెర్వు మరమ్మతులు చేపట్టిన విషయం విధితమే

కొండాపురాన్ని ముంచెత్తిన వరద..



నష్టపోయిన రైతులతో మాట్లాడుతున్న పెద్ది

నల్లబెల్లి : మండలంలో కురిసిన భారీ వర్షానికి కొండాపురం గ్రామం నీట మునిగిన సంఘటనలో 15 గృహాలతో పాటు మసీదు పూర్తిగా, మరో 15 గృహాలు పాక్షికంగా కూలిపోయాయి. దీంతో నిర్వాసితులు రేగులగడ్డలో ఆశ్రయం పొందుతున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం ఎడతెరపి లేకుండా కురిసిన భారీ వర్షానికి గ్రామంలో ఉన్న పెద్దచెర్వు మత్తడిపడి వాగునీరు ఉధృతంగా ప్రవహించి, గ్రామాన్ని ముంచెత్తింది.మండల రెవెన్యూ అధికారులు ఆదివారం గ్రామంలో పర్యటించి, కూలిపోయిన గృహాలు, నీట మునిగిన పంట నష్టం వివరాలను సేకరించారు. అలాగే రాష్ట్ర పౌరసరఫరాల కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి, నర్సంపేట ఆర్డీవో రవి, తహసీల్దార్ రాజేంద్రనాథ్ పర్యటించారు.

పునరావాస కేంద్రం ఏర్పాటు : పెద్ది

నీటి ఉద్రితికి గృహాలు కూలిపోయి సర్వస్వం కోల్పోయిన నిర్వాసితులను ప్రభుత్వం ఆదుకుంటుందని రాష్ట్ర పౌరసరఫరాల కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఉడ్గుల ప్రవీణ్, రవీందర్‌రావు, మోహన్‌రావు, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

తక్షణ ఆర్థిక సహాయం అందించాలి

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రేవూరి ప్రకాశ్‌రెడ్డి

నల్లబెల్లి: మండలంలోని కొండాపురంలో వరద బీభత్సానికి గృహాలతో పాటు సర్వస్వం కోల్పోయిన నిర్వాసితులకు తక్షణ ఆర్థిక సహాయాన్ని అందించాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రేవూరి ప్రకాశ్‌రెడ్డి డిమాండ్ చేశారు. అదివారం గ్రామాన్ని సందర్శించిన రేవూరి కూలిపోయిన గృహాలను, నీట మునిగిన పంటలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాసితులకు తక్షణ పునరావాసం కోసం తాత్కలికంగా షెడ్లు నిర్మించుకోవడానికి ఆర్థిక సహాయం అందించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే పంటలు కోల్పోయిన రైతులకు పరిహారాన్ని అందించాలని అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ అధ్యక్షకార్యదర్శులు మామిండ్ల చిన్నమోహన్‌రెడ్డి, మాలోతు ప్రతాప్‌సింగ్, అడుప నర్సింగరావు, యండి. రఫీ, పర్వతాలు, జైపాల్‌రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పరకాల ఫొటోగ్రాఫర్లకు ద్వితీయ బహుమతి

పరకాల: ఫొటోగ్రాఫర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ సేవలను అందించిన పరకాల ఫొటోగ్రాఫర్లు జిల్లాలో ద్వితీయ స్థానం దక్కించుకున్నారు. ఆదివారం హన్మకొండలో నిర్వహించిన ఫొటోగ్రాఫర్ల సమావేశంలో పరకాల ఫొటోగ్రాఫర్లు ఉచిత రక్తదాన శిబిరం, హరితహారంలో భాగంగా మొక్కలు నాటడం, వృద్ధులకు, అనాథ పిల్లలకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేయడంలో ఉత్తమ సేవలకు ద్వితీయ స్థానం పొందగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ చేతుల మీదుగా మెమోరండం అందుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు లింగమూర్తి, ఉపాధ్యక్షుడు అబ్బాడి రవీందర్‌రెడ్డి, ఆకుల శ్రీధర్, దాసరి రమేష్, నారాయణ, మురళీధర్‌రావు, చందర్, బాపిరెడ్డి, శ్రీకాంత్, కృష్ణ, రవిందర్‌రెడ్డి పాల్గొన్నారు.



మెమెంటోను అందజేస్తున్న ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్

పాకాల వాగులో మహిళ గల్లంతు



కౌసల్య(ఫైల్)

గూడూరు రూరల్ (మహబూబాబాద్ జిల్లా) : మండలంలోని రాములుతండా శివా రు చిర్రకుంటతండాకు చెందిన బానోత్ కౌసల్య(40) తన వ్యవసాయ పనులు ముగించుకుని వస్తుండగా శనివారం సాయంత్రం చిర్రకుంట కట్టు వద్ద గల్లంతైంది. ఉదయం పాకాలవాగు అవతలివైపున ఉన్న తన పొలం లో కలుపుతీయడానికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తోంది. సాయంత్రం వరకు పాకాల వాగులో ప్రవాహ ఉధృతి పెరిగింది. ఈ క్రమంలోనే కౌసల్య వాగుదాటేందుకు ప్రయత్నించగా నీటి ప్రవాహంలో కొట్టుకుపోయి ఉంటుందని తండావాసులు చెబుతున్నారు. వర్షం నుంచి రక్షణగా కౌసల్య కప్పుకున్న ప్లాస్టిక్ కవర్‌ను వాగు ఒడ్డున తండావాసులు గుర్తించారు. దీంతో వాగులో ఆమె కోసం గాలింపులు ప్రారంభించారు. మరుసటి రోజు ఆదివారం చిర్రకుంటకట్టు ప్రాంతం నుంచి గూడూరు మీదుగా మహబూబాబాద్ వరకు వాగులో వెతికారు. అయినప్పటికీ కౌసల్య జాడ లభించలేదు. దీంతో ఆ కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతూ కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ మేరకు తన భార్య ఆచూకీ లభించడంలేదని ఆమె భర్త బంగ్యా గూడూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

రేపు జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరం

పరకాల: పోపా ఆధ్వర్యంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ జర్నలిస్టులకు మంగళవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు పోపా పరకాల అధ్యక్షుడు పోతాని రాజేశ్వర్‌రావు ఆదివారం ఓ ప్రకటనలో అన్నారు. ఎక్కడ ఏ సంఘటన జరిగినా సమాజానికి, అధికారులకు, ప్రజాప్రతినిధులకు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రపంచం దృష్టికి తీసుకవచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టులు ఆరోగ్యంపై శ్రద్ధ చూపించడం లేదని వారి బాగుకోసమే పోపా ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. స్థానిక పద్మశాలి భవనంలో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు వైద్య శిబిరం కొనసాగుతుందని అన్నారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హాజరవుతారని కావున జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని ఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వర్షంతో కూలిన ఇల్లు, నీట మునిగిన వరి నాట్లు

దుగ్గొండి : మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో చెరువులు మత్తళ్లపోయడంతో పాటు వాగులు పొంగి పొర్లడంతో రాక పోకలకు అంతరాయం ఏర్పడింది. మండల కేంద్రం నుంచి నల్లబెల్లి, ముద్దునూర్, మైసంపల్లి గ్రామాలకు రవాణా నిలిచిపోయంది. మండ లంలోని తిమ్మంపేటకు చెందిన దండు రవి పెంకుటిల్లు కూలిపో యింది. ప్రభుత్వం ఇళ్ల మంజూరు చేసి కుటుంబాన్ని ఆదుకోవాలని ఎంపీటీసీ మోడెం మల్లేశం డిమాండ్ చేశారు.

గుర్రాలగండి రాజపల్లెలో...

చెన్నారావుపేట : రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండ లంలోని గుర్రాలగండి రాజపల్లెకు చెందిన చెవ్వ రాజు పెంకుటిల్లు ఆది వారం కూలిపోయింది. దీంతో అతని కుటుంబం రోడ్డున పడిందని, ప్రభుత్వం తమ కుటుంబాన్ని ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.


తిమ్మంపేటలో నీటితో నిండిపోయిన వరి నాటు వేసిన పొలాలు


దుగ్గొండి మండలంలోని తిమ్మంపేటలో కూలిన రవి ఇళ్లు

సాక్షర భారత్ కేంద్రం పరిశీలన


వయోజనులకు పరీక్ష నిర్వహిస్తున్న డాక్టర్ రోహిణి సుధాకర్

పరకాల రూరల్ : మండలంలోని వెల్లంపల్లిలో రెండు సాక్షరభారత్ సెంటర్లను ముంబాయి యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ రోహిణి సుధాకర్ ఆదివారం పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం సాక్షరభారత్ సెంటర్లకు రాష్ట్రపతి అవార్డులను ప్రకటిస్తున్న క్రమంలో రాష్ట్రంలోని పలు సాక్షరభారత్ సెంటర్లను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని మెదక్, మహబూబ్‌న గర్ జిల్లాలోని సెంటర్లను పరిశీలనచేసినట్లు వరంగల్ రూరల్ జిల్లాలో వెల్లంపల్లిలో పరిశీలన చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. గ్రామంలోని రెండు సాక్షరభారత్ సెంటర్లలో 285 మంది సభ్యులు ఉండగా 60 మంది వయోజనులు హాజరైనట్లు ఆమె తెలిపారు. హాజరైన వారికి పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాక్షరభారత్ డిప్యూటీ డైరెక్టర్ అనిల్‌కుమార్, సూపర్ వైజర్ రమేష్‌కుమార్‌రెడ్డి, లింగారెడ్డి, హైదరాబాద్ ఏపీవో పద్మావతి, సర్పంచ్ గంట విజయ, టీఆర్ఎస్ నాయకులు గండ్ర సమ్మిరెడ్డి, మండల కోఆర్డినేటర్ అనంత్ తదితరులు పాల్గొన్నారు.

రూ.10 లక్షల బంగారు ఆభరణాల చోరీ

మహబూబాబాద్ క్రైం : మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని శ్రీనగ ర్ కాలనీకి చెందిన అంకతి సురేందర్ ఇంట్లో ఆదివారం తెల్లవారుజా మున రూ.10 లక్షల విలువైన బంగారు నగలు, వెండితో తయారు చేయించిన లక్ష్మీ విగ్రహం చోరీ అయ్యాయని మానుకోట డీఎస్పీ రాజ మహేంద్రనాయక్ తెలిపారు. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం శ్రీనగర్ కాలనీలో అంకతి మల్లయ్య మూడు రోజుల క్రితం చివరి శ్రావణ శుక్ర వారం రోజు కావడంతో హైదరాబాద్‌లోని తన పెద్ద కుమార్తె సుష్మను పిలిపించి ఇంట్లో లక్ష్మీదేవి వ్రతం నిర్వహించారు. వ్రతం చేస్తున్న క్ర మంలో ఇంట్లో ఉన్న 13తులాల మూడు వరుసల గొలుసు, ఆరు తులా ల గుండ్ల హారం, రెండు తులాల సాధారణ గొలుసు, రెండు తు లాల చెవికమ్మలు, బుట్టలు, రెండు తులాల చెంపచేరాలు, 5తులాల నల్లపూ సల గొలుసులు అమ్మవారికి ఆలంకరించారు. 8తులాల వెండితో లక్ష్మీ దేవి విగ్రహాన్ని అమ్మవారి వద్ద ఉంచారు. సాంప్రదాయం ప్రకారం లక్ష్మీ దేవికి ఆలంకరించిన నగలు మూడు రోజుల వరకు అలాగే ఉంచాలి. ఆదివారం రోజు గడిస్తే నగలను అమ్మవారి విగ్రహం నుంచి తీసుకోనే వారు. శనివారం రాత్రి భార్య గీత పెద్ద కుమార్తె సుష్మ, చిన్న కుమా ర్తెతో పాటు12 గంటల వరకు టీవీ చూస్తూ గడిపారు. అనంతరం సురేందర్ రాత్రి తెల్లవారుజామున 3 గంటల వరకు టీవీ చూస్తూ మెలుకువగానే ఉన్నాడు. ఆ తర్వాత నిద్రకు ఉపక్రమించిన సురేందర్ తెల్లవారుజామున 6 గంటలకు బాత్‌రూంకు వెళ్లేందుకు బయటకు వచ్చాడు. ఈ క్రమంలోనే పూజగది తలుపులు తెరిచి ఉండడం విగ్రహా నికి నగలు లేకపోవడంతో భార్య గీతను నగలు తీశావా అని అడిగాడు. దీంతో భార్య గీత తీయలేదని చెప్పడంతో అయోమయానికి గుర య్యారు. వెంటనే కాలనీవాసులతో పాటు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో డీఎస్పీ రాజమహేంద్రనాయక్, టౌన్ సీఐ జబ్బార్, ఎస్సై తిరుపతిలతో రంగప్రవేశం చేసి సంఘటన స్థలాన్ని క్షుణంగా పరి శీలించి, ఇంటికి ఎవరెవరు వచ్చారనే కోణంలో విచారణ చేపట్టారు. కేసును చేధించేందుకు వరంగల్ నుంచి క్లూస్‌టీంను రప్పించి వివరా లను సేకరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రాజమహేంద్రనాయక్ మాట్లాడుతూ.. ఇప్పటికి కొంత సమాచారం లభించిందని, క్లూస్‌టీం సేకరించిన వివరాల ఆధారంగా దర్యాప్తు చేపట్టి త్వరలోనే కేసును చేధి స్తామని తెలిపారు. ఈ కేసును ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని దర్యాప్తు వేగ వంతం చేసేందుకు టౌన్ సీఐ జబ్బార్, సీసీఎస్ ఎస్సై కనకయ్యలతో కూడిన స్పెషల్ టీంలతో గాలింపు చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు.

చెట్టుకు జీపు ఢీకొని వీఆర్ఏ మృతి

నల్లబెల్లి : మండలంలోని రుద్రగూడెం-మామిండ్లవీరయ్యపల్లె రోడ్డుపై శనివారం రాత్రి జీపు చెట్టును ఢీకొట్టిన సంఘటనలో నాగరాజుపల్లె వీఆర్ఏ మంద రాజు (38) మృతి చెందాడు. కుటుంబసభ్యుల కథనం ప్ర కారం వివరాలు ఇలాఉన్నాయి. మామిండ్లవీ రయ్యపల్లెకు చెందిన రాజు నాగరాజుపల్లె వీ ఆర్ఏగా విధులను నిర్వహిస్తూ, తీరక సమ యాల్లో జీపు నడుపుతూ కుటుంబాన్ని పోషి స్తున్నాడు. శనివారం కురిసిన భారీ వర్షంతో కొండాపురంలోని గృహాలు నీట మునగడంతో, సహాయక చర్యల్లో రాజు పాల్గొని గృహవాసు లను తన జీపులో ఇతర ప్రాంతాలకు తరలిం చాడు. అనంతరం ఇంటికి చేరుకున్న రాజు అర్ధరాత్రి జీపులో నర్సంపేటకు వెలుతుండగా వాహనం రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొం ది. దీంతో అతను అక్కడిక్కడే మృతిచెందా డు. ఆదివారం తెల్లవారు జామున రోడ్డు వెం ట వెళ్తున్న గ్రామస్థులు గమనించి, అతని కు టుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతునికి భార్య స్వరూప, ఇద్దరు కూతుళ్లు క్రిష్ణవేణి, కావేరి ఉన్నారు. మృతుని భార్య స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నట్లు ఎస్సై రాజమౌళి తెలిపారు.


చెట్టును ఢీకొట్టిన జీపులో రాజు మృత దేహం(ఇన్‌సెట్‌లో)రాజు (ఫైల్)

ఆహ్లాదపరుస్తున్న బొగత జలపాతం

మంత్రముగ్ధులవుతున్న పర్యాటకులు

పెరిగిన సందర్శకుల తాకిడి

వాజేడు (జయశంకర్ జిల్లా) : చీకుపల్లి అటవీ ప్రాంతంలోని బొగత జలపాతం అందాలు పర్యాటకులను ఫిదా చేస్తున్నాయి. నయాగారకు ఏమాత్రం తీసిపోని విధంగా జలపాతం జలధారలు ఎగసిపడుతున్నాయి. జలపాతం అందాలు రోజురోజుకూ రెట్టింపై ప్రకృతి ప్రేమికులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. ఇటీవల కురుసిన వర్షాలకు జలపాతం ఉవ్వెత్తున ప్రవహిస్తోంది. ఛత్తీస్‌గఢ్‌లోని కొండలను దాటుకుంటూ నల్లందేవీ వాగు మీదుగా బొగత వద్దకు వరద నీరు చేరి 50అడుగుల ఎత్తు నుంచి జలధారలు దుముకుతుంటే ఆ అందాలను చూసేందుకు ఎవరైనా క్యూ కట్టాల్సిందే. బొగత అందాలను చూసేందుకు పర్యాటకులు వేలసంఖ్యలో తర లివస్తున్నారు. శని, ఆదివారాల్లో సందర్శకుల తాకిడి ఎక్కువగా ఉంది. వారాంతంలో రాష్ట్రంలో పలు పట్టణాల నుంచే కాకుండా పలు రాష్ట్రాల నుంచి కూడా పర్యాటకులు జలపాతం అందాలను వీక్షిస్తున్నారు. ఆది వారం జలపాతం అందాలను 6వేల మంది వీక్షించి ఉంటారని అంచనా. జలపాతాన్ని చూసేందుకు సందర్శకుల తాకిడి పెరిగింది. బంధువులు, స్నేహితులతో కలిసి జలపాతం పరిసర ప్రాంతాల్లో సందడి చేస్తూ ఆనందిస్తు న్నారు. పర్యాటకుల వాహనాలతో పార్కింగ్ ప్రదేశం కిక్కిరిసిపోయింది.



వరద ప్రవాహంతో దుముకుతున్న బొగత జలపాతం


జలపాతం వద్ద పర్యాటకుల సందడి

అందాలొలకబోస్తున్న లక్నవరం

● 33.5 అడుగులకు చేరిన నీటిమట్టం

● ప్రకృతి అందాల్లో పరవశిస్తున్న పర్యాటకులు


అలుగుపోస్తున్న లక్నవరం సరస్సు

గోవిందరావుపేట : అందాల లక్నవరం సరస్సు అలుగు దునుకుతోంది. గోవిందరావుపేట మండలంలో కాకతీయులు నిర్మించిన ఈ ప్రఖ్యాత జలాశయం నిండుకుండలా మారి తొనికిస లాడుతోంది. 33.5అడుగుల నీటినిల్వ సామర్థ్యంగల సర స్సు పూర్తిస్థాయిలో నిండటంతో ఆది వారం ఉదయం నుంచి ఫీటున్నర ఎత్తుతో మత్తడి పోస్తోంది. చుట్టూ ఎత్తైన కొండలు, పచ్చని అడవులు, సరస్సు మధ్యలో ఊయల వంతెన, దీవుల్లో కాటేజీలు, అడుగడుగునా పర్చుకున్న ప్రకృతి అందాల నడుమ లక్నవరం పర్యాటకులకు స్వాగతం పలుకుతోంది. ఒక్కసారి నిండితే రెండు పంటలకు భరోసా ఇచ్చే సరస్సు రైతుల్లో ఆనందాన్ని నింపింది.

సమస్యల వల్లి.. దేశాయిపల్లి



బురదమయంతో, ముళ్లపొదలతో మూసుకుపోయిన కిందివాడ రోడ్డు, (ఇన్‌సెట్‌లో)కంకరతేలి మురుగునీటి నిల్వతో ఉన్న ప్రధాన రోడ్డు

అధ్వాన్నంగా ప్రధాన రోడ్లు
సైడ్ కాలువలు లేక లోపిస్తున్న పారిశుధ్యం
గ్రామం నుంచి ఎటుపోవాలన్నా నరకయాతనే
గతంలో చేసిన పనులకు నాణ్యత లోపం

■ దుగ్గొండి

అభివృద్ధికి దూరంగా సమస్యల వలయంలో అధ్వాన్నంగా ఉన్న రోడ్లు, రెండు శివారు గ్రామాలు కలిగి ఇబ్బందులతో అవస్థలు పడుతున్న గ్రామం. మండలానికి నాలుగు కిలోమీట్ల దూరంలో 2600 జనాభా కలిగి కనీసం నడవడానికి కూడా రోడ్డు సౌకర్యం సరిగా లేని గ్రామం దేశాయిపల్లి. గ్రామానికి గుడిమహేశ్వరం, శంభయ్యపల్లి శివారు గ్రామాలు. ఆ గ్రామాల్లో అన్ని సమస్యలే. గ్రామంలో అంతర్గత రోడ్ల పరిస్థితి ఇక చెప్పనక్కర్లేదు. ఎందుకంటే గ్రామంలో అంతర్గత రోడ్లు లేవు. సైడు కాల్వలు లేవు. గ్రామం నుంచి, నీరుకుళ్ల, లక్ష్మీపురం, కేశవపురం, తొగరు రామయ్యపల్లి, దుగ్గొండి, వ్యవసాయ బావులకు వెళ్లేందుకు దారులున్నా అవి ఎలాంటి అభివృద్ధిని నోచుకోవడంలేదు. అడుగు తీసి అడుగు వేయలేని స్థితిలో ఉన్నాయి. ముళ్లపొదలతో మూసుకుపోయాయి. బురదమయంతో దుర్గంధంగా మారాయి. గుంతలమయంతో కుంటలను తలపిస్తున్నాయి. పశువులు నడవడానికి కూడా ఇబ్బందిగా ఉన్నాయి. మండలకేంద్రం నుంచి చుట్టూ తిరిగి ఉన్న ప్రధాన బీటీ రోడ్డు కూడా కంకరతేలి అధ్వాన్నంగా ఉంది. దుగ్గొండి నుంచి శంభయ్యపల్లి, గుడిమాహేశ్వరం గ్రామాలకు ఉన్న రహదారి బురదమయంగా, ప్రజలు నడువలేని విధంగా ఉన్నాయి. మండలకేంద్రం నుంచి గుడిమహేశ్వరం మీదుగా ఉన్న రహదారిని అభివృద్ధి చేస్తే చుట్టూ తిరిగి వెళ్లాల్సిన పని లేదని గ్రామస్థులు చెబుతున్నారు.

కానరాని పారిశుధ్యం చర్యలు...

ప్రధాన రహదారికి సైడ్ కాలువలు లేకపోవడంతో రోడ్డు కోతకు గురైపోయింది. గ్రామంలోని రోడ్లపై చెత్తా చెదారం పేరుకపోయి, మురికి నీరు నిల్వ ఉండి దోమలు, ఈగలు స్వైరవిహారం చేస్తున్నాయి. దీంతో ప్రజలు రోగాల భారిన పడి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. స్వచ్ఛ భారత్ రిక్షాలు గ్రామ పంచాయతీ వరండాకే పరిమితమైపోయాయి.



కూలిపోతున్న చెరువు మత్తడి

ఆర్టీసీ బస్సు సౌకర్యం కూడా లేని గ్రామం...

గ్రామం పక్కనుంచే పరకాల, నల్లబెల్లి బస్సులు వెళ్తున్నా గ్రామానికి రాలేక పోతున్నాయి. గ్రామం నుంచి ఇంకో గ్రామానికి వెళ్లేందుకు రోడ్డు సరిగా లేకపోవడంతో ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని ఆ గ్రామ ప్రజలు ఎరగడంలేదు. గతంలో హన్మకొండ డిపో బస్సు లక్ష్మీపురం మీదుగా వచ్చేది. అది కాస్త మూన్నాళ్ల ముచ్చటగా మురిపించి బంద్ అయింది. దీంతో ఆ గ్రామస్థులు ఎక్కడి వెళ్లాలన్నా కాలినడకన, ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి ప్రమాదాల భారిన పడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు బస్సు సౌకర్యం గూర్చి చెప్పినా పట్టించుకోవడంలేదు.

శిథిలావస్థలో గ్రామపంచాయతీ, అంగన్‌వాడీ భవనాలు....

గ్రామ పంచాయతీ భవనం శిథిలావస్థలో ఉండడంతో ప్రభుత్వ పాఠశాల భవనంలో గ్రామ పంచాయతీ సమావేశాలు జరుపుకుంటున్నారు. శంభయ్యపల్లిలో అంగన్‌వాడీ భవనంలేక కిరాయి అద్దెభవనంలో కొనసాగుతుంది. దేశాయిపల్లికి ఉన్న అంగన్‌వాడీ భవనం శిథిలావస్థలో ఉండడంతో కూడా అద్దె భవనంలోనే నడుస్తోంది.

కాలంచెల్లిన విద్యుత్ వైర్లు...

గ్రామంలో ప్రధాన రహదారి వెంబడి ఉన్న విద్యుత్ వైర్లు కాలంచెల్లి ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్థులు భయాందోళన చెందుతున్నారు. అక్కడక్కడ విద్యుత్ స్తంభాలు కూడా విరిగి, మరికొన్ని శిథిలావస్థలో ఉన్నాయి. విద్యుత్ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడంలేదు. గతంలో కానుగుల సాంభలక్ష్మీ అనే మహిళ రోడ్డుపై వెళుతూ విద్యుత్ వైరు తెగిపడి చనిపోవడం జరిగింది. గతంలో విద్యుత్ షాక్‌తో గేదె మృతి చెందడం జరిగింది. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి కాలం చెల్లిన వైర్లను తొలగించి కొత్త వైర్లను వేయాలని, విరిగిన, శిథిలావస్థలో ఉన్న స్తంభాలను తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు.



శిథిలావస్థలో గ్రామపంచాయతీ, వారండాలో రిక్షాలు

నాణ్యతలోపంతో మిషన్ కాకతీయ పనులు...

మండలంలోని పెద్ద చెరువుల్లో ఒకటైన దేశాయిపల్లి గణేష్ చెరువులో ఇటీవల రూ.40 లక్షలతో మిషన్ కాకతీయ పనులను చేశారు. మారుమూల గ్రామం, ఎవరూ పట్టించుకోని గ్రామం కావడంతో అధికారుల పర్యవేక్షణ కొరవడింది. దీంతో చెరువు పనులు అన్నీ కూడా నాణ్యత లోపాన్ని ఎత్తిచూపుతున్నాయి. మెరుగులద్దిన మత్తడిపై గుంతలు పడి కూలి పోతోంది. పాత తూముకు సిమెంట్ మెరుగులద్ది చేతులు దులుపుకోవడంతో ఆ తూము బీటలు బారింది. చెరువు కట్ట పై మీద మీద మట్టిపోయడంతో కోతకు గురై ప్రమాదకరంగా ఉంది. పనులు పూర్తిగా జరుగలేదు. నిధులు పూర్తిగా ఖర్చు కాలేదు.

గ్రామంలో కనబడని అధికారులు...

గ్రామాభివృద్ధికి కృషి చేయాల్సిన అధికారులు ఎన్నడూ గ్రామంలో కడపడడంలేదని గ్రామస్థులు అంటున్నారు. గ్రామస్థులకు ఏ అవసరం వచ్చినా దుగ్గొండి మండల కేంద్రానికి పరుగులు పెట్టాల్సిందే. ఎందుకంటే వీఆర్వో, వీఆర్‌ఏ, పంచాయతీ కార్యదర్శి, వంటి అధికారులు మండలకేంద్రానికే రప్పించుకుంటారు.

భూసమస్యలతో రైతుల సతమతం...

గ్రామంలోని రైతుల భూములు కొన్ని ఆత్మకూరు మండలం నీరుకుళ్ల శివారులో, మరికొన్ని దుగ్గొండి శివారు, మరికొన్ని ముద్దునూరు శివారులో ఉన్నాయి. అవి కాస్త పటేలు, పట్వారీల, వెనుకటి భూస్వాముల పేరు మీదనే పట్టాలు కొనసాగుతున్నాయి. కొంతమంది రైతులు కబ్జాలో ఉంటున్నా వారు ఎలాంటి ప్రభుత్వ పోత్సాకాలను పొందడం లేదు. పాత రెవెన్యూ రికార్డుల ప్రకారంగా లబ్ధిదారులను ఎంపిక చేయడంతో గ్రామంలోని రైతులు ఎలాంటి లబ్ధి పొందడంలేదు. ఉన్నతాధికారులు, రెవెన్యూ అధికారులు గ్రామంలోని భూములను సర్వే చేసి సాదాబైనామల్లోనైనా తమ పేర పట్టాలు చేసి ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. ఇన్నీ సమస్యలతో ఉన్న తమ గ్రామానికి నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయాలని వారు కోరుతున్నారు.

రోడ్లు నిర్మించి అభివృద్ధి చేయాలి :

కందికొండ మల్లయ్య, గ్రామస్థుడు.



గ్రామంలో రోడ్లు బురదమయంగా, అడుగు తీసి అడుగు వేయలేకుండా ఉన్నాయి. కనీసం మండలానికి వెళ్లేందుకు కూడా ఇబ్బందిగా ఉంది. మా ఊరి నుంచి వేరే ఊరికి రోడ్లున్నా పశువులు కూడా వెళ్లరాకుండా ఉన్నాయి. ఊళ్లోనైతే వర్షం పడితే రోడ్లు బురదమయమై, కాల్వలకు రోడ్డుకు తేడాలేకుండా ఉన్నాయి. మా ఊరి నుంచి ఇంకో ఊరికి బస్సు వెళ్లేలా రోడ్లు అభివృద్ధి చేసి, రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలి. అధికారులు ఎవరూ ఊరికి రారు. ఏ అవసరం ఉన్నా దుగ్గొండి వెళ్లాల్సిందే.

ప్రతి పాదనలు పంపినా నిధులు రాలేదు :

బొమ్మెన లక్ష్మి-సర్పంచ్ దేశాయిపల్లి.



గ్రామాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించి ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరు చేయాలని అధికారుల చుట్టూ తిరుగుతూనే ఉన్నాం. ఏ అధికారి స్పందించడంలేదు. నిధులు మంజూరు చేయడంలేదు. ప్రధానంగా రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయి. గ్రామంలో నడవలేకపోతున్నాం. గ్రామ పంచాయతీ పరిధిలో మరుగుదొడ్లు మంజూరు కావాలి. కట్టుకున్న మరుగుదొడ్లకు బిల్లులు రావడంలేదు. దీంతో మరుగుదొడ్ల నిర్మాణంలో ముందుకు వెళ్లలేక పోతున్నాం. నిధుల మంజూరైతే ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుంది.

మిషన్‌భగీరథ పనులను అడ్డుకున్నరైతులు

ఖానాపురం : మండలకేంద్రం శివారు లోని తుగబందం కాలువ సమీపంలో జాతీయ రహదారి పక్కన ప్రారంభించిన మిషన్‌భగీరథ పనులను రైతులు ఆదివారం అడ్డుకున్నారు. రైతులు అప్పిరెడ్డి, సంజీవరెడ్డి మాట్లాడుతూ వరినాట్లు వేసి నెల రోజులు కావస్తుందని పైపలైన్‌కోసం తీస్తున్న కందకంతో పంట దెబ్బతింటుందన్నారు. పంటలు పూర్తైన తరువాత పైపులైన్‌కోసం కందకాలు తవ్వాలని డిమాండ్ చేశారు.



పనులను అడ్డుకుంటున్న రైతులు

సంజీవని అనాథాశ్రమంలో ఎంపీ జన్మదిన వేడుకలు

నర్సంపేట టౌన్ : పట్టణంలోని అంగడి రోడ్‌లో సంజీవని అనాథాశ్రమంలో ఎంపీ సీతారాంనాయక్ జన్మదిన వేడుకలను ఎంపీపీ బాదావత్ భద్రమ్మ-రాములు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ జన్మదిన కేక్‌ను ఎంపీపీ కట్ చేసి పిల్లలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ జాతీయ కార్యదర్శి వాసునాయక్, భద్రయ్యనాయక్, డాక్టర్ ఉదయ్‌సింగ్, శ్యాంసింగ్, మోహన్‌నాయక్, సురేందర్‌నాయక్, ఆశ్రమ నిర్వహకులు డాక్టర్ ఏ.మోహన్‌రావు, ఆశ్రమ ఉద్యోగి సత్యకుమార్ పాల్గొన్నారు.

'మార్కెట్ చైర్మన్ పదవిని భర్తీ చేయాలి'

నర్సంపేట : నర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవిని భర్తీ చేయాలని బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి డ్యాగల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో బీసీ సంఘాల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడిచిపోతున్నా నర్సంపేట మార్కెట్ చైర్మన్‌ను ప్రకటించకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మార్కెట్ చైర్మన్‌ను నియమించాలని ఆయన డిమాండ్ చేశారు, ఈ సమావేశంలో బీసీ కన్వీనర్ భద్రయ్య, బుచ్చయ్య, కుమ్మరి సంఘం నాయకులు రుద్రారపు పైడి, చిలువేరు కొమ్మాలు, కందికొండ కుమార్, కౌన్సిలర్లు సంధ్యస్వామిగౌడ్, వరలక్ష్మిసాంబయ్య, సూర్యప్రకాశ్, శాంతికుమార్, చంద్రమౌళి, రాజు, మేర, వడ్డెర, నాయిబ్రాహ్మణ, ఆరె, ముదిరాజ్, కటికె సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

టీఆర్ఎస్‌లో చేరిక

ఖానాపురం : మండలంలోని కొత్తూరులో కాంగ్రెస్‌కు చెందిన మాజీ వైస్ ఎంపీపీ జాటోతు బాలునాయక్, యూత్ అధ్యక్షుడు జాటోతు భద్రుతో పాటు పలువురు కార్యకర్తలు ఆదివారం పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. మండల అధ్యక్షుడు ప్రకాశ్‌రావు, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్‌లు వెంకటేశ్వర్లు, బాబురావు, ఎంపీటీసీలు రవీందర్‌రావు, పూలు, పాల్గొన్నారు.

'ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం'

నర్సంపేట : నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని బీజేవైఎం జిల్లా కార్యదర్శి పైండ్ల అర్జున్ విమర్శించారు. నర్సంపేటలో ఆదివారం జరిగిన బీజేవైఎం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా నాయకుడు శివ, అయూబ్, దయాకర్, రాజేష్, వంశీ, వినయ్, అరుణ్ పాల్గొన్నారు.

తెలంగాణ జాగృతి విద్యార్థిని విభాగం సభ్యత్వ నమోదు ప్రారంభం

నర్సంపేట టౌన్ : తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆదివారం నర్సంపేటలోని ఆచార్య డిగ్రీ కళాశాలలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిద్ధంశెట్టి సాజన్, జిల్లా అధ్యక్షుడు తడిగొప్పుల మల్లేషం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రవీన్, ప్రశాంత్, దయాకర్, విక్రం, సురేష్, రాజేష్, విద్యార్థులు సింధూజ, భవ్య పాల్గొన్నారు.

వానరాల తరలింపునకు చర్యలు

వర్ధన్నపేట : గ్రామాల్లో వానర మూకల స్వైర విహారంతో గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. గుంపులుగా వచ్చి చేరి ఇళ్లలోని వస్తువులు, ఇళ్ల పైకప్పులు, పెంకులను ధ్వంసం చేస్తుండడంతో మండలంలోని నల్లబెల్లి గ్రామస్థులు సర్పంచ్ ముత్యం సంపత్ దృష్టికి తీసుకువెళ్లారు. సమస్య పరిష్కారానికి ఆయన వానరాలను తరలించేందుకు బయట వ్యక్తులకు ఒప్పందం చేసుకున్నాడు. దీంతో ఆదివారం గ్రామానికి చేరుకున్న సంబంధిత కాంట్రాక్టర్ వానారాలను బయటకు తరలించేందుకు బంధించారు.



నర్సంపేటలో రాజీవ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే



చెన్నారావుపేటలో పూలమాల వేస్తున్న జడ్పీటీసీ



వర్ధన్నపేటలో రాజీవ్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న 'కొండేటి'



పర్వతగిరిలో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

ఊరూరా రాజీవ్‌గాంధీ జయంతి

● ఆయన ఆశయ సాధన కోసం పాటు పడాలన్న ప్రముఖులు ● నివాళులర్పించిన పలువురు

నర్సంపేట టౌన్ : భారత మాజీ ప్రధాని దివంగత రాజీవ్‌గాంధీ ఆశయ సాధన కోసం ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త పాటుపడాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పిలుపునిచ్చారు. నర్సంపేటలోని పార్టీ కార్యాలయంలో రాజీవ్ చిత్రపటానికి కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడమే కాకుండా ఐటీ రంగంలో ప్రపంచ స్థాయిలో భారతదేశానికి గుర్తింపు తెచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పెండెం రామానంద్, మండల అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, మేఘ్యానాయక్, కౌన్సిలర్ సాంబరెడ్డి, స్వామిగౌడ్, సాంబయ్య, నరేందర్, బాబురావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చరణ్, కార్యదర్శి సందీప్, మధుకర్, సదానందం, సారంగం, ప్రతాప్‌రెడ్డి, కార్తీక్, పాల్గొన్నారు.

చెన్నారావుపేటలో...

చెన్నారావుపేట : మండలంలోని కాంగ్రెస్ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి జడ్పీటీసీ రాంరెడ్డి, సొసైటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి పూలమాల వేసి నివాలర్పించారు. యాకయ్య, ఓదయ్య, జ్యోతిబసు, సాయిగౌడ్, వాసీం, రంజిత్, జయపాల్‌రెడ్డి, సుమన్‌గౌడ్, ఈర్యనాయక్, తదితరులు పాల్గొన్నారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

దుగ్గొండిలో...

దుగ్గొండి : మండలకేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం రాజీవ్‌గాంధీ జయంతిని నిర్వహించారు. రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు కొల్లూరి రాజు, వైస్‌ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, కుమారస్వామి, మురళి, వెంకన్న, బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరిలో...

పర్వతగిరి : రాజీవ్‌గాంధీ జయంతిని మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో కాంగ్రెస్ రైతువిభాగం జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కేక్ కట్ చేసి గ్రామస్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్‌కాంగ్రెస్ నాయకుడు దిలీప్, అఖిల్, రాము, విష్ణు, శ్రవణ్ పాల్గొన్నారు.

రాయపర్తిలో...

రాయపర్తి : మండలకేంద్రంలో రాజీవ్ గాంధీ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ డీసీసీబీ డైరెక్టర్ బిల్లా సుధీర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వర్ధన్నపేటలో...

వర్ధన్నపేట : రాజీవ్‌గాంధీ జయంతిని కాంగ్రెస్ శ్రేణులు మండలంలో ఘనంగా నిర్వహించారు. వర్ధన్నపేట బస్‌స్టేషన్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్ధన్నపేట, ఐనవోలు మండలాల అధ్యక్షులు బాబు, శ్రీనివాస్, సాంబయ్య, నాగార్జున, సారంగపాణి, సదానందం, సమ్మయ్య, మహేందర్ పాల్గొన్నారు.

సాక్షర భారత్ అభ్యాసకులకు పరీక్షలు



ఖానాపురంలో ప్రశ్నాపత్రాలను పంపిణీ చేస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ



తిర్మలాయపెల్లిలో పరీక్ష రాస్తున్న వయోజనులు

నర్సంపేట టౌన్ : మండలంలోని 12 గ్రామపంచాయతీల పరిధిలో సాక్షారభారత్ కేంద్రాల ద్వారా చదువు నేర్చుకుంటున్న 72మంది అభ్యాసకులకు ఆదివారం పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వయోజన విద్య పర్యవేక్షకులు వై.నర్సయ్య మాట్లాడుతూ సాక్షరభారత్ అభ్యాసకులకు నేషనల్ లిట్రసీ మిషన్ అథారిటీ ఆధ్వర్యంలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ పేరుతో అభ్యాసకులకు పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణులైన అభ్యాసకులకు సర్టిఫికెట్లను అందజేస్తామన్నారు. ఈ సర్టిఫికెట్లు పైచదువులకు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో అబ్జర్వర్ ఎం.ఏ.రయూబ్, లక్నెపల్లి సర్పంచ్ కొడారి కవిత, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురంలో...

ఖానాపురం : సాక్షరభారత్ ఆధ్వర్యంలో మండలంలో ఆదివారం నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ (ఎన్ఐఓఎస్) పరీక్షలు నిర్వహించారు. 9 గ్రామపంచాయతీల్లో నిర్వహించిన ఈ పరీక్షల్లో 70మందికి 54మంది హాజరైనట్లు ఎంసీవో రాజ తులసీ తెలిపారు. మండల కేంద్రంలో నిర్వహించిన పరీక్షలను సర్పంచ్ తక్కళ్లపల్లి రమేష్, ఎంపీటీసీ దేవినేని జ్యోతి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వీసీవోలు బుడిగె శ్రీను, ఉమ పాల్గొన్నారు.

చెన్నారావుపేటలో...

చెన్నారావుపేట : మండలంలోని పలు గ్రామాల్లో సాక్షర భారత్ ఎన్ఐఓఎస్‌లకు పరీక్షలు నిర్వహించారు. మండలంలోని మగ్దుంపురం, కోనాపురం సెంటర్‌లను జన శిక్షణ సమితి స్టేట్ డైరెక్టర్ ఎంఏ రవూఫ్ సందర్శించారు. పరీక్షలకు 160 మందికి 130 మంది మాత్రమే హాజరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కోర్డినేటర్ నిజాం,సూపర్‌వైజర్‌లు నర్సయ్య, సునిల్,నాగరాజు, కళ్యాణి, బాబుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తిలో..

రాయపర్తి : మండలంలోని 23 గ్రామాలకు చెందిన 40 మంది సాక్షరభారత్ వయోజనులకు నేషనల్ ఇనిస్టూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ పరీక్ష ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆర్డినేటర్ పూస మధు, సర్పంచ్‌లు కుమారస్వామి, కాశీనాథం, గోవర్ధన్‌రెడ్డి, ఉస్మాన్, ఎంపీటీసీలు మారయ్య, సతీష్, ప్రభాకర్, సునిత, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

'పాపన్న ఉత్సవాలను నిర్వహించాలి'



చెన్నారావుపేటలో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న గౌడ సంఘం నాయకులు

చెన్నారావుపేట : సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను ప్రభుత్వం ఘనంగా నిర్వహించాలని తెలంగాణ కల్లు గీత కార్మిక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, గోపా సంఘం జిల్లా కార్యదర్శి పంజాల రాజుగౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలకేంద్రంలో నిర్వహించిన గోపా సంఘం విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్నారు. ట్యాంకుబండ్‌పై పాపన్న విగ్రహాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్నారు. 23న నర్సంపేటలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో పెద్ద ఎత్తున పాపన్న ఉత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రమౌళిగౌడ్, కుమారస్వామి, ఓదయ్య, సాంబయ్యగౌడ్, సుమన్, యాకయ్యగౌడ్, వీరయ్య, బంటీగౌడ్, సంతోష్‌గౌడ్, క్రాంతిగౌడ్, మనోహరస్వామిగౌడ్, వడ్లకొండ రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'మొలకెత్తని నాసిరకం మిరప విత్తనాలు'

పర్వతగిరి : నాసిరకం మిరప విత్తనాలతో పైరు పెరగలేదని మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన పల్లకొండ యాకయ్య, ఉపేంద్ర దంపతులు ఆదివారం తెలిపారు. వారికున్న ఎకరంన్నర చేనులో మిరప చేను వేద్దామని విత్తనాలను కొనుగోలు చేశారు. నారుమళ్లను తయారుచేసి విత్తనాలు పోయడంతో పైరు ఎదగలేదని తెలిపారు. ఈ క్రమంలో సీడ్స్ షాపువారిని ప్రశ్నించగా మళ్లీ అవే విత్తనాలను అంటబెట్టారన్నారు. అయినప్పటికీ విత్తనాలు మొలకెత్తకపోవడంతో వారిని నిలదీయగా కంపెనీ ప్రతినిధులను పంపించినట్లు తెలిపారు. వారు వచ్చి తమకు సంబంధం లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీపై తాము స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.



పెరగని నారు మళ్లను చూపుతున్న బాధితులు

పోలీసుల ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ

వర్ధన్నపేట : హరితహారంలో భాగంగా ఎస్సై ఉపేందర్ ఆధ్వర్యంలో ఆదివారం మండలకేంద్రంలో మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఇంటిలో మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. యువత, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు భాగస్వాములై మొక్కలు సంరక్షించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసులు నాగభూషణం, రాజు, తదితరులు పాల్గొన్నారు.

రేపు బీజేపీ మండల కార్యవర్గ సమావేశం

పర్వతగిరి : ఈనెల 22న బీజేపీ మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు బాసాని సారంగపాణి ఆదివారం తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల కార్యవర్గ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు ఎడ్ల అశోక్‌రెడ్డి, పలువురు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో శ్రీధర్, దే వేందర్, కుమారస్వామి, సుధాకర్, పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనం నడిపితే చర్యలు

దామెర: మద్యం తాగి వాహనం నడిపితే చర్యలు తప్పవని ఎస్సై వెంకటప్పయ్య తెలిపారు. శనివారం రాత్రి వరంగల్-ములుగు జాతీయ రహదారి దామెర మండలంలోని దామెర క్రాస్‌రోడ్ వద్ద డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ద్విచక్రవాహనాలు, భారీ వాహనాలను తనిఖీ చేశారు. వాహనాలకు సంబంధించిన ధృవపత్రాలను, ఇన్సూరెన్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎవరైనా మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతీ వాహనదారుడు రోడ్డు నియమ నిబంధనలను పాటించాలని సూచించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ నేతాజీ, కుమారస్వామి, రవికుమార్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

'స్థాయిని మరిచి ఆరోపణలు సరికాదు'

శాయంపేట: నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న టీడీపీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావుపై స్థాయిని మరిచి టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుర్రం రవీందర్ ఆరోపనలు చేయడం సరికాదని టీడీపీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 3 ఏళ్ల క్రితం చలివాగు ప్రాజెక్టు వంతెన నిర్మాణానికి రూ.3.75కోట్లతో ప్రతిపాదనలు పంపినప్పటికి నిధులు మంజూరు చేయించుకోకపోవడం స్పీకర్ అసమర్థతకు నిదర్శన మన్నారు. అభివృద్ధి ముసుగులో అవినీతి చేస్తున్నారని, ప్రజలు ఇబ్బందులు పడుతున్న కనబడటం లేదా అని ప్రశ్నించారు. చలివాగు ప్రాజెక్టు తూము, కాలువలు పూర్తిగా శిథిలావస్థకు చేరిందని, ఏ క్షణాన కూలుతుందో తెలియని పరిస్థితిలో ఉంటే కూలిన కాలువ బండరాళ్లను అమ్ముకున్న టీఆర్‌ఎస్ నాయకులు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని అన్నారు. సమావేశంలో నాయకులు వైనాల కుమారస్వామి, బాసని రవి, పెద్దిరెడ్డి రాజిరెడ్డి, చిందం రవి, బగ్గి భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

గీసుగొండలో ఓపెన్ పరీక్షలు

అనంతారంలో పరీక్ష రాసిన సర్పంచ్ వెంకటేశ్వర్లు



ఎలుకుర్తిలో పరీక్షలు రాస్తున్న వయోజనులు

గీసుగొండ: మండలంలోని పలు గ్రామాల్లో నేషనల్ లిటరసీ మిషన్, నేషనల్ ఓపెన్ స్కూలింగ్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం వయోజనులకు ఓపెన్ పరీక్షలను నిర్వహించారు. మండలంలో 17 గ్రామాల్లో మొత్తం 127 మంది వయోజ నులు పరీక్షలు రాశారని సాక్షరభారత్ ఎంసీవో సురేష్ తెలిపారు. ఈ పరీక్షలు పాసైతే నేరుగా 10వ తరగతి పరీక్షలు రాసుకునే అవకాశం ఉంటుందన్నారు. కాగా అనంతారం సర్పంచ్ ధనేకుల వెంకటేశ్వర్లు స్థానిక సెంటర్‌లో పరీక్ష రాశారు. పరీక్ష సెంటర్‌లను వీసీవోలు, సర్పంచ్‌లు పర్యవేక్షించారు.

పులుకుర్తిలో కూలిన పెంకుటిల్లు

దామెర:మండలంలో నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పలు గ్రామాల్లోని ప్రజల ఆవాసాల్లో వర్షపు నీరు వచ్చి చేరింది. దీంతో కొన్ని ప్రాంతాల్లోని ఇళ్లు పూర్తిగా, మరికొన్ని ప్రాంతాల్లో పాక్షికంగా ధ్వంసమయ్యాయి. గోడలు, ఇళ్ల పైకప్పులు కూలిపోయి నేలమట్టమయ్యాయి. అలాగే ఇంకా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మరిన్ని ఇళ్లు నేలమట్టమయ్యే ప్రమాదం లేకపోలేదు. ప్రజలు భయం గుప్పిట్లో జీవనం సాగిస్తున్నారు. ఆదివారం పులుకుర్తి గ్రామానికి చెందిన గోవిందు భిక్షపతి, ఐదులాపురం సుదర్శన్‌లకు చెందిన పెంకుటిల్లు నేలమట్టమైంది. కాగా ఇల్లు కూలిపోయిన బాధితులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకుని, పునరావాసం కల్పించాలని ఎంపీటీసీ జానపట్ల సుమలత విజ్ఞప్తి చేశారు.

బొగతలో నలుగురు యువకులను రక్షించిన రెస్క్యూ టీం

వాజేడు : జయశంకర్ జిల్లా వాజేడు మండలం బొగత జలపాతం వద్ద ఆదివారం రెస్క్యూ టీం నలుగురు యువకుల ప్రాణాలను రక్షించింది. వరంగల్‌కు చెందిన నలుగురు యువకులు జలపాతం నీటిలోకి దిగి స్నానాలు చేస్తుండగా వరద నీటి ప్రవాహానికి కొట్టుకుపోతుండగా అక్కడే విధులు నిర్వర్తిస్తున్న రెస్క్యూ టీం సభ్యులు నీళ్లలోకి దూకి వారిని కాపాడారు. రెస్క్యూ టీం సభ్యులు కొప్పనాతి పెద్ద శ్రీను, కొప్పనాతి చిన్న శ్రీను, ధర్మా, కృష్ణమూర్తిలు నిత్యం పర్యాటకులను హెచ్చరిస్తూ అప్రమత్తం చేస్తున్నారు. నీటి ప్రవాహం రెట్టింపై పర్యాటకులు ప్రమాదాలబారిన పడుతున్నారు.



సినిమాలు

● పరకాల

జయ డీలక్స్ : జయ జానకీ నాయక
కాకతీయ : లై
నటరాజ్ : నక్షత్రం

● నర్సంపేట

రాంరాజ్: : నేనే రాజు నేనే మంత్రి
జయశ్రీ : ఫిదా
అరవింద : జయ జానకీ నాయక

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 3

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యా విషయాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. ప్రేమ బెడిసి కొట్టే అవకాశం ఉంది. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. పొదపు పథకాలు, పెట్టుబడుల విషయంలో ఆచితూచి ముందడుగు వేయండి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. బదిలీ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. కార్యాలయంలో కొంత అసౌకర్యానికి గురవుతారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): విద్యార్థులు లక్ష్య సాధనకు పట్టుదలతో కృషి చేయాల్సి ఉంటుంది. వాహనాల కారణంగా అసౌకర్యానికి గురవుతాయి. రిప్రజెంటేటివ్‌లు, ఏజెంట్లకు శ్రమాధిక్యం. సమావేశాల్లో మాటపడాల్సి వస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులకు అటంకాలు కలిగే అవకాశం ఉంది. డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు. రుణప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఖర్చులు అదుపులో పెట్టుకోవాలి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): మనసును ఏదో వెలితి బాధిస్తుంది. చేపట్టిన పనులకు ఆటంకాలు ఎదురువుతాయి. కొత్తగా చేపట్టే పనుల ప్రారంభాన్ని వాయిదా వేయండి. అన్ని విషయాల్లో శ్రమాధిక్యం తప్పకపోవచ్చు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో అవాంతరాలు ఎదురవుతాయి. దీర్ఘకాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రహస్య సమాచారం అందుకుంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): మ్యూచువల్ ఫండ్స్, బ్యాంక్ డిపాజిట్లు, పొదుపు పథకాల వ్యవహారాలకు అనుకూల సమయం కాదు. సన్నిహితుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. స్నేహానుబంధాలు బలపడతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉద్యోగ, వ్యాపారాల్లో అనుకోని చికాకులు ఎదురవుతాయి. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. గౌరవ, ప్రతిష్ఠలకు భంగం కలిగే అవకాశం ఉంది. సంకల్ప సాధనకు పట్టుదలతో కృషి చేస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రణాళిక లోపించడం వల్ల లక్ష్యాలు సాధించలేకపోతారు. న్యాయపరమైన వివాదాలకు ఆస్కారం ఉంది. సమావేశాలు, చర్చలు, వ్యూహరచనలకు అనుకూలం. విద్యార్థులకు శుభప్రదం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆస్పత్రులు, బ్యాంకులు, చిట్‌ఫండ్‌లు, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ఆర్థికంగా నిరుత్సాహకరం. గ్రాట్యుటీ, బీమా, పింఛన్ వ్యవహారాలు కొలిక్కి వస్తాయి. బాధాకరమైన సమాచారం అందుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఆర్థిక విషయాల్లో భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వేడుకల్లో ఖర్చులు అంచనాలు మించుతాయి. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నష్టాలు తప్పకపోవచ్చు. సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): వ్యవసాయం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారు లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. విందుల్లో పరిమితి పాటించాలి. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు. ఆస్పత్రులు సందర్శించాల్సి రావచ్చు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

టాటా మ్యాజిక్ అధ్యక్షుడిగా రవి

పరకాల: మా తెలంగాణ టాటామ్యాజిక్ యూనియన్ అధ్యక్షుడిగా గునిగంటి రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మా తెలంగాణ టాటామ్యాజిక్ యూనియన్ ఆధ్వర్యంలో సభ్యుల కోరిక మేరకు నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా దుబ్బాక రాజేందర్, కార్యదర్శిగా పెండెల తిరుపతి, సలహాదారులుగా బొచ్చు సంపత్, కక్కెర్ల నాగరాజు, బొచ్చు సదానందంలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రవి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించి ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలను తెలిపారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి

రాజీవ్‌గాంధీ ఆశయాలను కొనసాగిద్దామన్నా పలువురు నాయకులు



సంగెంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న కోటేశ్వర్



ఆత్మకూరులో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న రాజు

పరకాల: భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి అని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పసుల రమేష్ అన్నారు. ఆదివారం రాజీవ్ గాంధీ 73వ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని బస్టాండ్ కూడలిలో ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా పసుల రమేష్ మాట్లాడుతూ దళిత గిరిజనుల అభ్యున్నతికి ఎంతగానో కృషిచేసిన మహనీయుడి జన్మదినాన్ని జరుపుకోవడం ఆనందకరమని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నలుబాల కిష్టయ్య, డీసీసీ ప్రధాన కార్యదర్శి బొచ్చు క్రిష్ణారావు, నగరపంచాయతీ ఫ్లోర్‌లీడర్ మడికొండ సంపత్, కౌన్సిలర్ పోరండ్ల సంతోష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో..

ఆత్మకూరు: మండల కేంద్రంలో మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ 73 జన్మదినం సందర్భంగా రాహుల్‌గాంధీ యువసేన రాష్ట్ర నాయకులు పర్వతగిరి రాజు ఆయన చిత్రప టానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గుండాల క్రాంతి, రాజు, నరేష్, పైండ్ల కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

గీసుగొండలో..

గీసుగొండ: మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కొనాయిమాకుల వద్ద గల రాజీవ్‌గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజక వర్గ ఇన్‌చార్జి ఇనగాల వెంకట్రాంరెడ్డి పూలమా ల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు డోలి చిన్ని, నాయకులు బోడకుంట్ల ప్రకాష్, కొండేటి కొమురారెడ్డి, గోనె మల్లారెడ్డి, సాయిలి ప్రభాకర్, వాంకుడోతు రమేష్, ఎన్ఎస్‌యూఐ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జి కర్ణ కంటి రఘు, మండల యూత్ అధ్యక్షుడు దౌడు భరత్ తదితరులు పాల్గొన్నారు.



కొనాయిమాకులలో పండ్లను పంపిణీ చేస్తున్న ఇనగాల

ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో....

గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ ధర్మారంలో రాజీవ్ జయంతి వేడుకలను ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జి దాసారపు సారయ్య, నాయకులు తదితరు లు పాల్గొన్నారు.

సంగెంలో..

సంగెం: మండల కేంద్రంలో భారత దేశ మాజీ ప్రధాని దివంగత రాజీవ్‌గాంధీ 73వ జయంతిని పురస్కరించుకొని యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మునుకుంట్ల కోటేశ్వర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పులి వీరస్వామి, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు మెట్టు పల్లి సిరియ, యూత్‌కాంగ్రెస్ నాయకుడు నల్లతీగల రవి, దేవేందర్, కృష్ణ, రాజేష్, పాల్గొన్నారు.

శాయంపేటలో...

శాయంపేట: మండల కేంద్రంలో రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఆదివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మెతుకు తిరుపతిరెడ్డి, హరీష్, రంగారెడ్డి, శ్రీనివాస్, రమేష్, అంకుశావలీ తదితరులు పాల్గొన్నారు.

'పరకాలపై చిన్నచూపెందుకు?'



నినాదాలు చేస్తున్న అఖిలపక్షం

పరకాల: తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషిస్తూ ఢిల్లీ వరకు పేరు సంపాదించుకున్న చరిత్ర కలిగిన పరకాలపై పాలకుల చిన్నచూపు ఎందుకని చిట్యాల అఖిలపక్ష నాయకులు అన్నారు. ఆదివారం చిట్యాల మండల కేంద్రంలో పరకాల, చిట్యాల అఖిల పక్ష నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల పాత తాలూకాలోని మండలాలకు చెందిన ప్రతీ నాయకుడు పరకాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరుతున్నప్పటికీ ప్రజల కోరికకు విరుద్ధంగా పాలకులు వ్యవహరించడం సరైంది కాదన్నారు. పాత మండలాలను కలుపుకొని రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని సంపూర్ణ మద్దతును తీసుకొని ఏకగ్రీవంగా తీర్మాణించారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు కామిడి రత్నాకర్‌రెడ్డి, గొర్రె సాగర్, వేమునూరి సదానందం, దొడ్డి కిష్టయ్య,వెంకటేశ్‌గౌడ్,బిల్ల సత్యనారాయణరెడ్డి,రాయకొంరు, రవీందర్, మాచర్ల రవి, రావుల శ్రీనివాస్, ఆర్‌పి జయంత్‌లాల్, ఇనుగాల రమేష్, నలుబాల కిష్టయ్య, పిట్ట వీరస్వామి, కొల్గూరి రాజేశ్వర్‌రావు, బొచ్చు కృష్ణారావు, కానుగుల గోపీనాథ్, దుప్పటి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

'జిల్లా కేంద్రం ఏర్పాటుకు సహకరించాలి'

గీసుగొండ: మండలంలోని కోటగండి నుంచి కొమ్మాల మధ్యలో కలెక్టరేట్‌ను ఏర్పాటు చేయడానికి జిల్లాలోని అన్ని పార్టీల నాయకులు సహకరించాలని రైతుసంఘం రాష్ట్ర కన్వీనర్ మోర్తాల చందర్‌రావు కోరారు. సంగెం మండల కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు తీగెల రవీందర్‌గౌడ్ అధ్యక్షతన అఖిలపక్షం నాయకుల సమావేశం ఆదివారం ఊకల్‌క్రాస్ రోడ్డు వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ నాయకులు వ్యక్తిగత ప్రాబల్యాలను పక్కనపెట్టి అన్ని మండలాలకు అమోదయోగ్యమైన స్థలాన్ని గుర్తించేవిదంగా చూడాలన్నారు. 27 నుంచి జిల్లా కేంద్రం సాదన కమిటీ కార్యచరణను చేపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పత్తిపాక రవీందర్, సంగెం టీడీపీ మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు జక్క చేరాలు, ఎమ్మార్పీఎస్ సంగెం మండల అధ్యక్షుడు యాకయ్య, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే హవా

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఇనగాల వెంకట్రాంరెడ్డి

ఆత్మకూరు: ప్రజలు టీఆర్ఎస్ నేతలు చెప్పిన మాయమాటలను నమ్మి ఓటు వేసి మోసపోయామని.. కాంగ్రెస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని గుర్తించిన ప్రజలు నీరాజనాలు పడుతున్నారని పరకాల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఇనగాల వెంకట్రాంరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని తిరుమలగిరి, ఆత్మకూరు గ్రామాల్లో కాంగ్రెస్ నాయకుల కుటుంబాలను పరామర్శించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇనగాల వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ అధికార దాహంలో టీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ పైన తప్పుడు ప్రచారాలు చేసి అధికారంలోకి వచ్చారన్నారు. సమావేశంలో జడ్పీటీసీ లేతాకుల సంజీవరెడ్డి, సర్పంచ్‌లు నాగెల్లి సామ్యేల్, ఉడుత సంగీత, ఎంపీటీసీలు పర్వతగిరి మహేశ్వరి, కమలాపురం రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు సావూరే రాజేశ్వర్‌రావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు పర్వతగిరి రాజు, ఉడుత మహేందర్, భాషబోయిన సదానందం, డాక్టర్ పైడి, బయ్య పైడికల్యాణ్, వంగాల భగవాన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలను ఆర్థికంగా అదుకుంటాం..

కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసే కార్యకర్తలు, నాయకుల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటా ఆర్థికంగా ఆదుకుంటామని ఇనగాల వెంకట్రాంరెడ్డి అన్నారు. ఆత్మకూరు మండలం తిరుమలగిరి గ్రామంలో అనారోగ్యంతో కాంగ్రెస్ కార్యకర్త మృతి చెందిన ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు. అయనతో పాటు పలు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

వైభవంగా పోచమ్మ బోనాలు

ఆత్మకూరు: గ్రామాన్ని రక్షించే గ్రామ దేవత పోచమ్మ తల్లికి భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో బోనాలను డప్పుచప్పుళ్లతో తీసుకెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. ఆదివారం మండలంలోని నీరుకుళ్ల, పెంచికలపేట, పెద్దాపురం, అక్కంపేట, ఆత్మకూరు గ్రామాల్లో పోచమ్మ తల్లికి చీరసారె, పసుపు, కుంకుమ, నైవేద్యాలు బోనాలతో దేవాలయాలకు చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

పరకాలలో..

పరకాల: శ్రావణమాసం పురస్కరించుకొని ప్రతీ ఏడాది పోచమ్మ తల్లికి బోనాలను సమర్పించడంలో భాగంగా ఆదివారం చివరిరోజుగా పెద్ద ఎత్తున బోనాలను సమర్పించారు. పట్టణంలోని హుజురాబాద్, భూపాలపల్లి మార్గాల్లో ఉన్న పోచమ్మ దేవాలయాల్లో మొక్కులు చెల్లించుకున్నారు. .



భక్తజనులతో కిక్కిరిసిన పోచమ్మ దేవాలయం



పండుటాకుల గుండె గోడు

- వృద్ధ తల్లిదండ్రులను ఈసడించుకుంటున్న పుత్రరత్నాలు
- కన్నవారిపై కనికరం కరువు • శాపంగా మారుతున్న వృద్ధాప్యం
- గతి తప్పుతున్న నైతిక విలువలు • నేడు వృద్ధుల దినోత్సవం

మానవత్వం మంటగలుస్తోంది. వృద్ధాప్య దశలో తల్లిదండ్రులను పట్టించుకోని ప్రబుద్ధులను చూస్తుంటే.. దీన్ని కంప్యూటర్ యుగం అనాలా? కలికాలం అనాలా అనే ప్రశ్న తలెత్తుతోంది. అల్లారుముద్దుగా పెంచి, ప్రయోజకులను చేసిన తల్లిదండ్రులను ముసలితనంలో ఈసడించుకుంటున్నారు పలువురు కుమారులు. నైతిక విలువలకు నీళ్లు వదిలిన ఇటువంటి వారు.. వారి వృద్ధాప్యంలోనూ ఇలాంటి అనుభవాన్నే ఎదుర్కోవాల్సి వచ్చే అవకాశాలు లేకపోలేదు. నేడు వృద్ధుల దినోత్సవం సందర్భంగా కథనమిది.

లింగాలఘణపురం(జనగామ జిల్లా)

వృద్ధాప్యంలో చాలమందికి ఆత్మీయ స్పర్శ కరువవుతోంది. మంచాన పడ్డ అనేక మంది వృద్ధతల్లిదండ్రులు చావుకోసం నిత్యం శతకోటి దేవుళ్లకు మొక్కుకుంటున్నారు. ఫ్యాషన్ మోజులో పట్టణీకరణ జీవితానికి అలవాటు పడ్డ అనేక మంది నేటితరపు కుర్రాళ్లు తమ వృద్ధతల్లిదండ్రులను పల్లెటూరిలో పాడుబడ్డ పాతగూటిలో ఒంటరిగా వదిలేస్తున్నారు. పట్నం సోకులే జీవితంగా కాలం గడిపేస్తున్నారు. నైతిక విలువలు సమాజంలో రోజురోజుకు పతనమవుతున్న తీరుకు నిదర్శనమిది.

అదొక్కటే 'ఆసరా'..

వేలాది మంది వృద్ధ తల్లిదండ్రులకు ప్రభుత్వం ఇచ్చే రూ.1000 ఆసరా పింఛనే ఆధారంగా మారింది. కోట్లకు పడగలెత్తిన కొడుకులు తమ విలాసాల కోసం ఇష్టారాజ్యంగా ఖర్చుపెట్టడంలో వెనుకాడకపోవడం సహజమే. అయితే అదే చేతులతో కన్న తల్లిదండ్రులకు బుక్కెడు బువ్వను ప్రేమతో అందించేందుకు ముందుకురావడం లేదు. దీంతో చాలామంది మలివయసు కన్నీటిమయం అవుతోంది. ఈ తరుణంలో సర్కారు అందిస్తున్న ఆసరా పింఛన్ ఎంతో ఉపయోగపడుతోంది.

స్టేషన్ మెట్లు ఎక్కాల్సిన దుస్థితి..

తాము రెక్కలుముక్కలు చేసి కూడబెట్టిన ఆస్తిపాస్తులను వంశోద్ధారకులకు పంచిస్తే.. జల్సాలు చేస్తున్నారు. కన్నవారిని అనాథ శరణాలయాల్లో వదిలేస్తున్నారు. ఇద్దరు ముగ్గురు కొడుకులు కలిగిన వృద్ధులకు బుక్కెడు బువ్వ పెట్టే విషయంలో అన్నదమ్ముల గొడవలు జరుగుతున్న వైనాలు తరుచూ వెలుగులోకి వస్తున్నాయి. కొంతమంది తల్లిదండ్రులను నడివీధిలో వదిలేస్తున్నారు. ఉన్న ఊరిని వదులుకోలేక కడుపు మంటను ఓర్చుకోలేక జిల్లాలో కొంతమంది వృద్ధతల్లిదండ్రులు సామాజిక పోలీసులను ఆశ్రయిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో వృద్ధుల కొడుకులకు పోలీసులు కౌన్సెలింగ్ ఇస్తూ భోజనం పెట్టే ఏర్పాట్లను చూస్తున్నారు.

కౌన్సెలింగ్ నిర్వహించినం

మండలంలో ఎంతో మంది వృద్ధులు తమను కొడుకులు ఆదరించడంలేదని పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేస్తున్నరు. తల్లిదండ్రులను పట్టించుకోని కొడుకులను స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ చేసి గ్రామంలో పెద్దమనుషుల సమక్షంలో పోషణ బాధ్యతను వివరిస్తున్నాం. కన్నవారి పోషణ బాధ్యతను వివరిస్తున్నాం. నైతిక విలువలతో ప్రతీ కుమారుడు తల్లిదండ్రులను పోషించాల్సిన అవసరం ఉంది.

- సూరం వేణుగోపాల్, ఎస్సై, లింగాలఘణపురం



కుమారుల నుంచి వసూలుచేసిన డబ్బును వృద్ధురాలికి అందజేస్తున్న పాలకుర్తి ఎస్సై వెంకటేశ్వర్లు(ఫైల్)

పోలీసులే న్యాయం చేసింద్రు..

నేను వృద్ధాప్యంతో అలమటిస్తున్నాను. నన్ను ఎవ్వరూ పట్టించుకోలేదు. నా ఇద్దరు కుమారుల్లో పెద్దోడు చనిపోయాడు. చిన్నోడితో పాటు పెద్ద కోడలు కొంతకాలం పోషణ బాధ్యతలు చూసుకున్నారు. తర్వాత నా ఆలన బాధలు పట్టించుకునేందుకు ఎవ్వరు కూడా ముందుకురాలేదు. దీంతో నేను పాలకుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాను. ఎస్సై నా బాధలు అర్థం చేసుకుని పెద్ద కోడలు, చిన్న కుమారుడిని పిలిపించి మాట్లాడిండు. వాళ్లను ఒప్పించి ఇద్దరి దగ్గర లక్షరూపాయలు వసూలు చేసి ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయించాడు. ఆ డబ్బులపై వచ్చే మిత్తితో పాటూ ఆసరా పింఛన్‌తో బతుకుతు వెళ్లదీస్తున్నా.

- మామిండ్ల సోమక్క, అయ్యంగారిపల్లి, పాలకుర్తి మండలం



"తల్లిదండ్రులను ప్రేమించలేనివారు ఎన్ని పూజలు చేసినా వ్యర్థమే - మహాత్మాగాంధీ





కేసముద్రం వివేకవర్ధిని స్కూల్లో విద్యార్థులు తయారు చేసిన మట్టి విగ్రహాలు(ఫైల్)

మట్టి గణపతికే జై

- ఖర్చు తక్కువ.. ప్రకృతికి మక్కువ..
- రంగురంగుల విగ్రహాల్లోని ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో అనర్థాలు
- జలవనరులు, ప్రజారోగ్యానికి పొంచి ఉన్న ముప్పు
- మట్టి విగ్రహాల ప్రతిష్ఠతో ఆదర్శంగా నిలుస్తున్న పలువురు

సర్వత్రా వినాయక నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు మొదలయ్యాయి. వీధివీధినా మండపాల ఏర్పాటులో భక్తజనం నిమగ్నమయ్యారు. విగ్రహాల తయారీదారులు భిన్న ఆకారాల్లో వినాయక ప్రతిమలను ముస్తాబు చేసి, విక్రయాలకు సిద్ధంగా ఉంచారు. రంగు,రంగులతో మిరమిట్లు గొలిపే గణేషుడి విగ్రహాలు ఓవైపు.. మట్టి పరిమళంతో సహజసిద్ధత్వాన్ని ప్రతిబింబించే ప్రతిమలు మరోవైపు! భక్తిభావం, సామాజిక బాధ్యతలకు సమప్రాధాన్యమిస్తూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించే దిశగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గణేష్ మండపాల నిర్వాహకులు చొరవచూపాలి. తద్వారా పర్యావరణ పరిరక్షణకు నడుంబిగించాలి.

ఓ సిటీ(వరంగల్ అర్బన్ జిల్లా)/ కేసముద్రం(మహబూబాబాద్ జిల్లా)

రంగురంగుల వినాయక విగ్రహాల కన్న మట్టివినాయక విగ్రహాల ప్రతిష్ఠ మిన్న అని ఎందుకంటున్నారు? అనే ప్రశ్న చాలామందికి ఎదురై ఉండొచ్చు. ఈ ప్రశ్నకు జవాబు తెలుసుకోవాలంటే ప్రతీ ఒక్కరు 'ప్లాస్టర్ ఆఫ్ పారిస్'(పీఓపీ) అనే రసాయనం గురించి తెలుసుకోవాల్సిందే. దీన్ని రంగురంగుల వినాయక విగ్రహాల తయారీలో వాడుతుంటారు. కాలుష్య కారకమైన ఈ కెమికల్‌ను 150 డిగ్రీల ఉష్ణోగ్రత వద్ద జిప్సంను వేడి చేసి తయారుచేస్తారు. వినాయక విగ్రహాల తయారీతో పాటు భవన నిర్మాణ పనుల్లో, విరిగిన ఎముకలను అతికించేందుకు పీఓపీని వినియోగిస్తారు. రంగుల వినాయక విగ్రహాలను చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేసిన అనంతరం అక్కడి నీటిలోని ఆక్సీజన్ స్థాయి గణనీయంగా తగ్గిపోతుంది.

చెరువులు, కుంటలకు కాలుష్యకాటు..

కలర్‌ఫుల్ విగ్రహాల తయారీలో వాడే రంగుల్లోని క్యాల్షియం, మెగ్నీషియం, సిలికాన్ వంటి భార లోహాలతోపాటు లెడ్, పాదరసం వంటి రసాయనాలు చెరువు నీటిలో కలుస్తాయి. వెరసి నీటిలో ఆక్సీజన్ లభ్యత తగ్గిపోయి ఊపిరాడక నీటివనరుల్లో ఉండే చేపలు, మొక్కలు, ఇతరత్రా చిన్నాచితక జీవరాశులు చనిపోతాయి. ఆయా చెరువులు, కుంటల్లోని నీటిని తాగినవారు అనారోగ్యానికి గురవుతారు. గుండెజబ్బులు, రక్తం, శ్వాసకోశ, చర్మ వ్యాధులు, కిడ్నీ సమస్యలు, నాడీ వ్యవస్థకు సంబంధించిన బలహీనతలు ఉత్పన్నమయ్యే అవకాశాలు ఉంటాయి. అంతేకాదు చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేసిన అనంతరం రంగుల విగ్రహాలు కరిగిపోవడానికి ఎక్కువ సమయమే పడుతుంది. కరిగిపోయిన అనంతరం రంగుల నుంచి వెలువడే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ చెరువులు, కుంటల అడుగు భాగంలో చేరి, నీటిని భూమిలోకి ఇంకకుండా నిలువరిస్తుంది. తద్వారా నీళ్లన్నీ కాలుష్యమయం అవుతాయి.

మట్టి ప్రతిమలు ఎందుకు మేలంటే..

- వాస్తవానికి ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వాడకం గత కొన్ని దశాబ్దాలుగా మాత్రమే జరుగుతోంది. అంతకుముందు వందల ఏళ్లుగా వినాయక చవితి ఉత్సవాలకు భక్తులు వినియోగించినవి మట్టి వినాయక విగ్రహాలే.
- గతంలో ఎంత భారీ విగ్రహాన్నైనా రేగడి మట్టి, ఎర్రమట్టి, బంక మట్టి, గడ్డి, కర్రలు, ఇతరత్రా పర్యావరణహితమైన సామగ్రితో నిష్టగా తయారుచేసేవారు. సంప్రదాయ రంగులనే ప్రతిమలకు అద్దేవారు.
- మట్టి వినాయక విగ్రహాలు నీళ్లలో త్వరగా కరుగుతాయి.
- విగ్రహాలతో పాటు నీళ్లలో కలిపే 21 రకాల పత్రాల్లో ఔషధ గుణాలు ఉంటాయి. ఇవి జల వనరుల నీటిని మరింత పవిత్రం చేస్తాయి. చెరువులు, కుంటల్లో ఉండే క్రిమికీటకాలను నశింపజేస్తాయి.
- కొన్ని దశాబ్దాల క్రితం విగ్రహాల మన్నిక, నాణ్యతలను సాకుగా చూపుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వాడకంతో గణేష్ విగ్రహాల తయారీ మొదలైంది. రంగులతో వినాయక విగ్రహాల తయారీలో అభ్యంతరమేమీ లేకున్నప్పటికీ, వాటిలో ఉండే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తరహా రసాయనాలతోనే పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి ముప్పు పొంచి ఉంది.

నిపుణులైన కళాకారులున్నా కూడా....

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కుమ్మరులది మట్టి విగ్రహాల తయారీలో అందెవేసిన చేయి. గతంలో వీరికి వినాయక ఉత్సవాలు వస్తే చేతినిండా పని ఉండేది. తగిన ఆదాయం సమకూరేది. రంగురంగుల ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు ప్రజాదరణ పెరిగినప్పటి నుంచి కుమ్మరులకు పనిదొరకడం గగనమైంది. పశ్చిమ బంగ, ఒడిశా రాష్ట్రాల నుంచి వచ్చే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహ తయారీనిపుణులకు గిరాకీ పెరిగింది. కొన్ని స్వచ్ఛంద సేవా సంస్థలు , పర్యావరణ ప్రేమికులు ఏటా మట్టి వినాయక విగ్రహాల తయారీకే ఆర్డర్లు ఇస్తూ హరిత గణపయ్యకే జై కొడుతున్నారు.


పదేళ్లుగా మట్టి విగ్రహాలే ప్రతిష్ఠిస్తున్నాం



నాకు విద్యార్థి దశ నుంచి కళలంటే ఇష్టం. పాఠశాలలో ఉన్న సమయంలో వినాయక విగ్రహం కొనేందుకు డబ్బులు లేకపోవడంతో మట్టివి తయారు చేసే వాణ్ని. దీనివల్ల ఖర్చు కలిసొస్తోంది. ఇవే విగ్రహాలు పర్యావరణానికి మేలు చేస్తాయని ఉపాధ్యాయులు చెబుతోంటే అలాగే పదేళ్లుగా ఏటా తయారు చేస్తున్నా. తొలిసారి మట్టితో, గతేడాది పేపర్‌తో తయారు చేయగా ఈసారి కొంత మట్టి, గడ్డిలను కలిపివాడుతూ 7 అడుగుల ఎత్తైన విగ్రహాన్ని రూపొందిస్తున్నా.

- కొండ నరేష్, ప్రైవేట్ టీచర్, రాజోలు, కురవి మండలం

హాస్టల్లో మట్టి ప్రతిమలే ప్రతిష్ఠిస్తాం



మట్టి విగ్రహాలతో పర్యావరణానికి ఎలాంటి హాని ఉండదు. మేము ఐదేళ్లుగా ఏటా మా హాస్టల్లో మట్టి విగ్రహాన్నే ఏర్పాటు చేస్తున్నాం. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారుచేసిన విగ్రహాల వల్ల పర్యావరణానికి నష్టం జరుగుతుందని మా విజ్ఞాన శాస్త్రం ఉపాధ్యాయులు బోధించారు. వారి ప్రోత్సాహంతోనే మట్టి విగ్రహాలను తయారు చేస్తున్నాం.

- బానోత్ వసంత, 10వ తరగతి, టీడబ్ల్యూఆర్ఎస్, కొత్తగూడ


ఉచితంగా పంపిణీ చేస్తున్నాం



ఏటా వినాయక చవితికి ఒక రోజు ముందు వాసవి మిత్రమండలి, వాసవి క్లబ్ గ్రేటర్ కేసముద్రం సంయుక్త ఆధ్వర్యంలో ఇళ్లలో ఏర్పాటు చేసుకునేందుకు మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నాం. గతేడాది 400 మట్టి విగ్రహాలను స్థానిక ఆర్యవైశ్య భవన్‌లో తయారు చేయించి ప్రజలకు అందించాం. చిన్న విగ్రహాలు సైతం ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేస్తున్నందున పర్యావరణాన్ని కాపాడేందుకు మేం మట్టి విగ్రహాలను అందజేస్తున్నాం. జల కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరు మట్టి వినాయకులనే పూజించాలి.

- మడూరి దినేష్, వాసవి క్లబ్ అధ్యక్షుడు, కేసముద్రం

ఐదో తరగతి నుంచి మట్టి విగ్రహాలే..



ఐదో తరగతి నుంచి మట్టి విగ్రహాలను ఏటా మేమే తయారు చేసుకుంటున్నాం. పర్యావరణానికి హాని చేసే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను ఉపయోగించడం వల్ల మనమే నష్టపోతాం. విగ్రహాలను నిమజ్జనం చేస్తే చెరువులు, కుంటల్లోని జీవరాశులన్నీ చనిపోతాయి. మట్టి విగ్రహాల వల్ల ఎలాంటి హాని ఉండదు. ఏడు రోజుల పాటు పూజలు నిర్వహించి సమీపంలోని గుంజేడు వాగులో నిమజ్జనం చేస్తున్నాం.

- ఈసాల లయ, 10వతరగతి, టీడబ్ల్యూఆర్ఎస్, కొత్తగూడ



వరంగల్ రేంజ్ సీఐల అంతర్మథనం

హక్కుల కోసం కొందరు ధర్నాలు, రాస్తారోకోలు చేస్తుంటే నియంత్రించేవారు పోలీసులు.. అటువంటి ఖాకీలే తమకు అన్యాయం జరుగుతోందనే భావనకు లోనైతే పరిస్థితి ఏంటి? రాష్ట్రంలోనే తొలిసారిగా ప్రభుత్వానికి, పోలీసు శాఖకు వరంగల్ ఐదో జోన్ పరిధిలోని కొందరు పోలీసులే సవాల్ విసురుతున్నారు. ఎంతోమంది జూనియర్లు తమ కళ్లెదుటే పదోన్నతులు పొంది అడిషనల్ ఎస్పీ, నాన్ క్యాడర్ ఎస్పీలవుతుంటే.. తాము మాత్రం సీఐలుగానే ఉండాలా? అని ప్రశ్నిస్తున్నారు 1991 బ్యాచ్ ఎస్సైలు. తమలో చాలామంది సీఐలకు ఆరు నెలల క్రితం డీఎస్పీలుగా పదోన్నతులిచ్చి ఇప్పటికీ జీవో జారీ చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సర్కారు దృష్టికి తమ ఆవేదనను తీసుకెళ్లే ప్రయత్నాలకు పదునుపెట్టారు.. అవసరమైతే సామూహిక సెలవుల్లో వెళ్లాలని వారు భావిస్తున్నారు. వివరాలివీ..

- తమ భవితవ్యాన్ని తేల్చాలని అధికారులకు మొర
- పదోన్నతుల వ్యవహారంలో నాన్చుడు వైఖరిపై అసంతృప్తి
- సామూహిక సెలవులకు సిద్ధం..?
- పోలీసు శాఖలో చర్చనీయాంశంగా మారిన వ్యవహారం

వరంగల్ అర్బన్ క్రైం

వారంతా 1991 బ్యాచ్‌లో ఎస్సైలుగా నియమితులయ్యారు. నేటికీ ఒకే ఒక్క మెట్టెక్కి సీఐలుగానే ఉండిపోయారు... రిటైర్మెంటుకు దగ్గరవుతున్నా ప్రమోషన్ రాకపోవడంతో కుమిలిపోతున్నారు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడ చూసినా నక్సలైట్ల ప్రాబల్యం ఉన్నా వారిని నియంత్రించేందుకు ప్రాణాలను లెక్క చేయకుండా విధులు నిర్వర్తించారు. ఒక్కో నక్సలైట్ తలకు వెలకట్టి ఆగ్జిలరీ ప్రమోషన్‌లు ఇస్తామని ఉపయోగించుకున్న నాటి, నేటి ప్రభుత్వాలు మాట తప్పాయంటున్నారు ఈ బ్యాచ్ పోలీసు అధికారులు. ఈవిషయంలో ప్రభుత్వంతో న్యాయపోరాటం చేస్తామంటున్నారు. విధులు కొనసాగలేమంటూ, సామూహిక సెలవుపై వెళ్లేందుకు వారు సిద్ధమవుతున్నట్లు సమాచారం. కాగా 1991 బ్యాచ్‌లో ఎస్సైలుగా నియమితులై ప్రస్తుతం సీఐ హోదాలో ఉన్నవారంతా తమకు జరిగిన అన్యాయంపై శనివారం హైదరాబాద్‌లోని పలువురు ఉన్నతాధికారులను కలిసి మొరపెట్టుకున్నట్టు తెలుస్తోంది.

అసలు జరిగిందేమిటంటే..

రాష్ట్ర పోలీసు శాఖలో వరంగల్ రేంజ్, గుంటూరు, హైదరాబాద్ రేంజ్‌ల నుంచి 1991 బ్యాచ్‌లో రెండు రాష్ట్రాల్లో కలుపుకుని 400 మంది ఎస్ఐలుగా శిక్షణ పొందారు. కానీ వారితో శిక్షణ పొందిన హైదరాబాద్, గుంటూరు, వైజాగ్, కర్నూల్ రేంజ్‌లలో పని చేసిన అప్పటి ఎస్ఐలు డీఎస్పీలు, అడిషనల్ ఎస్పీల స్థాయిలో పదోన్నతులు పొందారు. తమతో మాత్రం వెట్టిచాకిరీ చేయించుకుని పోలీసు శాఖ మొండిచెయ్యి చూపిస్తోందని వరంగల్ రేంజ్ పరిధిలో 1991 బ్యాచ్‌లో ఎంపికైన పోలీసు అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నక్సలైట్ ప్రాబల్యం అధికంగా ఉన్న ఉత్తర తెలంగాణ జిల్లాల్లో గత 27 ఏళ్లుగా పనిచేసినా.. ఒక్క ప్రమోషన్ రాకపోవడం తమను కలచివేస్తోందంటున్నారు వారంతా. ఈనేపథ్యంలో వరంగల్ ఐదో జోన్‌లో గతంలో ఉన్న పాత కరీంనగర్, వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలకు చెందిన సీఐలంతా మూకుమ్మడిగా నిరసన స్వరాన్ని వినిపించాలని భావిస్తున్నారు.

వాళ్లకు పదోన్నతులిచ్చారు.. మమ్మల్ని పక్కకు పెట్టారు

గతంలో వరంగల్ రేంజ్ పరిధిలో పని చేసిన పోలీసు ఉన్నతాధికారులు ఆంధ్ర ప్రాంత అధికారులకు తొత్తులుగా మారారని సీఐలు ఆరోపిస్తున్నారు. ఇక్కడి వెకెన్సీలను ఆంధ్రకు తరలించి కుట్రచేసి అక్కడి వారికి పదోన్నతులు ఇచ్చారని చెబుతున్నా రు. ఉన్నతాధికారుల వద్ద పనిచేసిన కొందరు పోలీస్ అధికారులు చేసిన తప్పిదమే తమపాలిట శాపంగా మారిందంటున్నారు. హోంమంత్రి వ ద్ద పనిచేసే ఓ పోలీసు అధికారి పోలీసు శాఖలో కలకలం రేపుతున్నా ప్రజాప్రతినిధులు, పోలీసు ఉన్నతాధికారులు ఎందుకు కళ్లు తెరవడం లేదని మండిపడుతున్నారు. తమ కు జరిగిన అన్యాయం గురించి వరంగల్ రేంజ్‌లో గతంలో పని చేసిన డీఐజీ కాంతారావు, అధికారులకు లిఖిత పూర్వకంగా విన్నవించినా, ఇప్పటిదాకా స్పందన రాలేదన్నారు.

పలువురు అధికారుల ఫోన్‌లు స్విచ్ ఆఫ్..

డీఎస్పీ పదోన్నతుల విషయంలో మదనపడుతున్న సీఐలు శనివారం హైదరాబాద్‌లో ఓ హోటల్‌లో రహస్య సమావేశం ఏర్పాటు చేసుకున్నట్టు విశ్వసనీయ సమాచారం. కొంత మంది సీఐలు హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డిని కలిసి వారికి జరిగిన అన్యాయాన్ని వివరించేందుకు అవకాశం ఇవ్వలేదని వెల్లడించారు. అక్కడ పని చేసే ఓ అధికారి ఈ విషయంలో రింగు లీడర్‌గా మారి చక్రం తిప్పుతూ తమకు అన్యాయం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తిరిగి సాయంత్రం అందరు ఒక్క చోట కలిసి సామూహిక సెలవుపై వెళ్లేవరకు ముందస్తుగా తమ సెల్ ఫోన్‌లను స్విచాఫ్ చేయాలని నిర్ణయించుకున్నట్టు తెలిసింది. కాగా, చాలా మంది 1991 బ్యాచ్ అధికారులు సెల్ ఫోన్‌లు శనివారం నుంచే పని చేయకుండా ఉండిపోయాయి. మరికొందరివి పర్సనల్ నెంబర్లు మాత్రమే పని చేస్తున్నాయి. తమ సమస్యలపై కార్యాచరణ సిద్ధం చేసుకునేందుకు సొంత నెంబర్లు వాడుతున్నట్టు వెల్లడించారు. ఇంకా కొందరు సీఐలు అధికారికంగా సెలవు పెట్టి స్వగ్రామాలకు వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. ఆరు నెలల క్రితం డీఎస్పీలుగా పతోన్నతులు కల్పించి ఇప్పటికి జీవో జారీ చేయకపోవడంతో ఇష్టంగా ఉద్యోగం చేయలేకపోతున్నారు. వీరి భవితవ్యంపై హోంమంత్రి, పోలీసు ఉన్నతాధికారులు ఏ నిర్ణయం తీసుకుంటారో వేచిచూడాలి.

జంబ్లింగ్ వర్డ్స్

1. WLKA ▸ ....
2. NGKI ▸ ....
3. DMBU ▸ ....
4. MEUT ▸ ....

జంతర్‌మంతర్

1. ద్భుఅతం ▸ ....
2. తణంక్ష ▸ ....
3. త్తిడిఒ ▸ ....
4. సంవికా ▸ ....

చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ వేలులో లేను
యతిలో ఉన్నా కానీ గతిలో లేను
సందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

సూక్తి

మనం ఉన్నతంగా ఎదగడానికీ, నష్టపోవడానికీ కారణం మన ఆలోచనలే.

రోబోల రికార్డ్ బ్రేక్ డ్యాన్స్

రోబో స్టెప్పు వేస్తే.. అదిరి పోతుంది కదూ! మరి ఒకేసారి వెయ్యికి పైగా రోబోలు కదం తొక్కితే.. డ్యాన్సులు చేసి అదరగొడితే అద్భుతం కదా! ఒకే సైజులోని రోబోలన్నీ కాలంలో ఒకే రీతిలో డ్యాన్స్ చేసి 'గిన్నిస్ పుటల్లో' స్థానం పొందాయి.

సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి పరిచిన 1069 రోబోలు విభిన్నంగా డ్యాన్స్ చేసి చూపరులను ఆకట్టుకున్నాయి. ప్రపంచ రికార్డును సాధించి గిన్నిస్ పుటలకెక్కాయి. డబ్ల్యు.ఎల్ ఇంటిలెజెంట్ టెక్నాలజీ కంపెనీ లిమిటెడ్ వీటిని రూపొందించింది. 'వన్ గ్రూప్ కంట్రోల్ సిస్టమ్' ప్రోగ్రామ్ ఆధారంగా ఇవి ఏకకాలంలో డ్యాన్స్ చేశాయి. చిందులతో కదం తొక్కిన ఆ రోబోల పేరు 'దోబి'. చైనాలో గతంలో జరిగిన బీర్ ఫెస్టివల్ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో 1007 రోబోలు బ్రేక్ డ్యాన్స్ చేసి గిన్నిస్ రికార్డు సృష్టించాయి. ఆ రికార్డును 'దోబి' రోబోలు ప్రస్తుతం బద్దలుకొట్టాయి. ఈ దోబి రోబోల ఎత్తు - 47.3 సెంటిమీటర్లు. ఇవి పాటలు పాడటంతో పాటు, ఫుట్‌బాల్ కూడా ఆడతాయి. కుంగ్‌ఫూ కూడా చేయడం విశేషం. వీటి డ్యాన్సింగ్ వీడియోను యూట్యూబ్‌లో గంట వ్యవధిలోనే లక్షల మంది చూశారు.

మీకు తెలుసా?

షాంగై ఎక్స్‌పో పార్క్‌లో గత సంవత్సరం జరిగిన 'ఫ్రాన్స్ నేషనల్ పెవిలియన్ డే'లో సందర్శకులను అలరించేందుకు నిర్వాహకులు 20 రోబోలతో డ్యాన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతేకాదు వాటితో సాకర్ కూడా ఆడించారు.





'రోబో' స్టెప్పుల రికార్డు

ప్రభుదేవా డ్యాన్స్ మెరుపులు, చిరంజీవి స్టెప్పులు అందరికీ తెలుసు. మరి చిందులేసే రోబోలు తెలుసా? చైనా కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా 540 రోబోలు ఒకే వేదికపై డ్యాన్సులు చేసి అలరించాయి. అంతేకాదు ప్రపంచంలోనే అత్యధిక మంది వీక్షించిన టీవీ ప్రోగ్రామ్‌గా అది రికార్డులకెక్కింది. రోబోలు చిందేస్తుంటే 26 డ్రోన్లు ఆ నృత్యాన్ని వీడియో తీశాయి. చైనా సెంట్రల్ టెలివిజన్(సీసీటీవీ) ఈ కార్యక్రమాన్ని ప్రసారం చేయగా 70 కోట్ల మంది వీక్షించటం విశేషం. ప్రపంచంలోనే అత్యధిక ప్రజలు చూసిన కార్యక్రమంగా రోబో డ్యాన్స్ నిలిచింది. సాహిత్యాన్ని, సంగీతాన్ని అనుసరించి కొరియోగ్రాఫర్లు డ్యాన్స్ కంపోజ్ చేస్తారు. అదే విధంగా రోబోలు సంగీతానికనుగుణంగా నృత్యం చేసేలా వీటిని రూపొందించారు. 'ప్రతి రోబోలో 16 స్టీరింగ్ ఇంజిన్లు ఉన్నాయి. మానవుడి తల, కాళ్లు, చేతులు ఏ విధంగా అయితే కదుపుతారో అదే విధంగా రోబోలు కదలడానికి వీలుగా ఈ స్టీరింగ్ ఇంజిన్స్ ఉపయోగపడతాయి.

రోబోట్ డ్యాన్స్

రోబోలను ఇమిటేట్ చేస్తూ చేసే డ్యాన్సే 'రోబోట్ డ్యాన్స్'. మైఖేల్ జాక్సన్‌తో ఈ డ్యాన్స్ బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. 'డ్యాన్సింగ్ మెషిన్' పాటలో - మైఖేల్, తన సోదరులతో కలిసి 'రోబోట్ డ్యాన్స్' చేశారు. 'బిల్లి జీన్' అనే పాటలో కూడా 'రోబోట్ డ్యాన్స్' చేసి అలరించాడు.


మెల్‌బోర్న్ యూనివర్సిటీలో 'రోబోగాల్స్' అనే బృందం, 318 మంది 'రోబోట్ డ్యాన్స్' చేసి వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం పొందారు.

ఔనా!



వాసన పసిగట్టే శక్తి శునకాల కన్నా, చీమలకే ఎక్కువ.

బొమ్మ గీయండి



దారి కనుక్కోండి



రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్

అప్పారావు : ఏరా! వెళ్లినప్పుడు నాలుగు గంటల్లో విజయవాడ వెళ్లావు కదా! వచ్చేటప్పుడు ఎనిమిది గంటలు పట్టిందేం?

సుబ్బారావు : కారు తయారు చేసిన వెధవ ఎవడో గానీ, ముందుకు వెళ్లడానికి నాలుగు గేర్లు ఇచ్చాడు. వెనక్కి రావడానికి రెండు గేర్లు మాత్రమే ఇచ్చాడు రా!

అప్పారావు : !!!!!!!!!

టంగ్ ట్విస్టర్స్

1. Upper roller lower roller Upper roller lower roller. ..
2. Swan swam over the sea,
   Swim, swan, swim!
   Swan swam back again
   Well swum, swan!
3. I saw a saw that could out saw any other saw I ever saw.

చుక్కలు కలపండి



మీకు తెలుసా?



ప్రపంచంలో రెండు శాతం మందికి మాత్రమే ఆకుపచ్చ రంగు కళ్లు ఉంటాయి.

జవాబులు

చెప్పగలరా? : పాయసం
జంతర్‌మంతర్ : 1. అద్భుతం 2. తక్షణం 3. ఒత్తిడి 4. వికాసం
జంబ్లింగ్ వర్డ్స్ : 1. WALK 2. KING 3. DUMB 4. MUTE

విద్యతోనే అభివృద్ధి సాధ్యం



కన్నెగుండ్ల గ్రామంలో వయోజనులకు సార్వత్రిక పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

డోర్నకల్ : విద్యతోనే అభివృద్ధి సాధ్యమవుతోందని డోర్నకల్ ఎంపీడీవో చలపతి తెలిపారు. డోర్నకల్ మండలంలోని గ్రామపంచాయితీ కార్యాలయంలో సాక్షరభారత్ ఆధ్వర్యంలో ఆదివారం జాతీయ సార్వత్రిక పరీక్షలను వయోజనులైన మహిళలకు నిర్వహించారు. కన్నెగుండ్ల గ్రామంలో సర్పంచ్ బొడ్డు పార్వతమ్మ, మన్నెగూడెంలో భారతి, బూర్గుపాడు గ్రామంలో బుల్లి, రావిగూడెంలో ఎంపీటీసీ పల్లె చంద్రకళ, అమ్మపాలెంలో ధరంసోత్ సర్పంచ్ రాంబాయిలు పరీక్షలను రాశారు.ఈ సందర్భంగా ఎంపీడీవోమాట్లాడుతూ..వయోజనులను అక్షరాస్యులుగా మారాలని ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.కార్యక్రమంలో సాక్షరభారతి మండల కోఆర్డినేటర్ సరిత పాల్గొన్నారు.

బయ్యారంలో ఎన్ఐవోఎస్ పరీక్ష

బయ్యారం : 35సంవత్సరాల వయసు దాటిన నిరక్షరాస్య వయోజనులకు విద్యాబుద్ధులు నేర్పేందుకు సాక్షరభారత్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్ఐవోఎస్ పరీక్ష నిర్వహించారు. ప్రతీ ఆరు మాసాలకోసారి నిర్వహించే పరీక్షలో భాగంగా 13వ వాచకం పూర్తి చేసిన 8మందికి ఉత్తీర్ణత (ఎన్ఐవోఎస్) పరీక్ష నిర్వహించినట్లు బయ్యారం-1 సెంటర్ వీసీవో ఇమ్మడి కళమ్మ తెలిపారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారిని 14వ వాచకంలోకి ప్రమోట్ చేయనున్నట్లు తెలిపారు. స్థానిక ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలనందు ఈ పరీక్ష నిర్వహించినట్లు ఆమె పెర్కొన్నారు.

విజయవంతమైన 2వ వారం



- ASIAN CINEPRIDE - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
- ASIAN MULTIPLEX - కూకట్‌పల్లి 10.40,1.30,7.30,10.30
- ASIAN అత్తాపూర్ 10.40,1.40,4.20,7.40,10.30
- ASIAN RADHIKA కాప్రా 10.30,1.25,7.25,10.30
- ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00,9.00
- ASIAN CINE SQUARE - ఉప్పల్ 10.30,1.30,4.40,7.20,10.20
- ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - చింతల్ 11.15,6.15
- PRASADS 10.45,2.30,5.00,7.30,10.30
- PVR INORBIT MALL 10.20,1.30,4.40,7.50,11.00
- PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.30,7.30,11.00
- PVR CENTRAL MALL ఎ/సి - 10.20,1.30,7.50,11.00
- PVR FROUM MALL 10.20,11.15,1.30,4.40,7.50,10.20,11.00
- INOX 11.15,1.00,4.10,7.25,10.40
- INOX 10.50,12.55,4.00,7.05,10.10
- BIG Cinemas AMEERPET 10.10,4.00,7.10,10.20
- BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.50,4.30,7.10,10.30
- Cinépolis KUKATPALLY 11.10,1.50,4.30,7.15,10.25
- Cinépolis CCPL-MALKAJGIRI 10.10,1.15,4.20,7.25,10.30
- Cinépolis ATTAPUR 10.40,1.40,4.20,7.40,10.30
- TIVOLI SECUNDERABAD ఎ/సి - 1.20,7.00,10.15
- Cine Planet కోంపల్లి 10.30,1.30,4.30,7.30,10.20
- MIRAJ CINEMAS 11.30,2.30,8.00,11.00
- ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
- BVK MULTIPLEX L.B.NAGAR 11.00,4.30,7.30,10.00
- ASIAN - హన్మకొండ 10.40,1.40,4.40,7.30,10.25
- GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.20,7.20,10.30
- - వరంగల్ 12.45,3.55,7.05,10.15
- SVC ప్రతిమ - కరీంనగర్ 11.00,7.35

శాంతి 70 - నారాయణగూడ
11.15,2.15,6.00,9.00

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట
11.15,2.15 PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి
11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం
11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం
11.15,2.15,6.15,9.15

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
11.00,2.00,6.00,9.00

నాగేంద్ర - కర్మన్‌ఘాట్
12.00,3.00,7.00,10.00

రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్
11.00,2.00,6.00,9.00

రంగ 70 ఎ/సి - జీడిమెట్ల
11.00,2.00,6.00,9.00

శారద 70 ఎ/సి - కాప్రా
11.00,2.00,6.00,9.00

స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
11.15,6.00,9.00

అలంకార్ - లంగర్‌హౌజ్
11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్
11.00,2.00,6.00,9.00

సెన్సేషన్ ఇస్నాపూర్‌ - ఖైరతాబాద్
11.00,2.00,6.00,9.00

నర్తకి 70 ఎ/సి - అల్వాల్
11.30,2.30,6.30,9.30

ఆరాధన ఎ/సి - తార్నాక
11.00,2.00,6.00,9.00

BR హైటెక్ - మాదాపూర్
11.00,2.00,6.00,9.00

విజేత 70 ఎ/సి - బోరబండ
11.00,2.00,6.00,9.00

సూపర్ ఎ/సి - బాలాపూర్
11.00,2.00,6.00,9.00

రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు
11.00,2.00,6.00,9.00

సంతోష్ - ఇబ్రహీంపట్నం
11.00,2.00,6.00,9.00

శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ
11.00,2.00,6.00,9.00

ఈ నెల 25న బ్రహ్మాండమైన విడుదల



PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	ASIAN CINEPRIDE లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట	ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
BIG Cinemas AMEERPET బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్	Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
BIG Cinemas SHAMEERPET లియోనియో - శామీర్‌పేట్	BVK MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి	ASIAN SHAH SHAHENSHAH షా షహెన్‌షా ఎ/సి చింతల్
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్	INDRA CINEMAS స్వప్నమాల్ ఎ/సి - బీదర్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి	మరియు మీ అభిమాన థియేటర్లలో

నేడే చూడండి



తెలుగు వెర్షన్

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్ | **తిరుమల** - కరీంనగర్ | **ఆదిత్య** 70 ఎంఎం - ఖమ్మం

ఇంగ్లీష్ వెర్షన్

తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ
11.00,2.00,6.00,9.00

ప్రసాద్ మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్ 10.45,1.00,3.15,5.30,11.00	**సినీపోలీస్** మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.30,2.10,4.55,7.40,10.20	**సినీటౌన్** ఎ/సి - మియాపూర్ 11.30AM & 6.30PM
పివిఆర్ ఫోరంమాల్ - కూకట్‌పల్లి 11.00,1.35,2.55,4.50,7.45,10.40	**సినీపోలీస్** మంత్రమాల్ - అంత్తాపూర్ 11.40,2.00,4.55,7.25,9.45	**టివోలీ** సినిమాస్ - సికింద్రాబాద్ 11.00AM & 4.30PM
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.10,1.40,5.00,10.20	**సినీపోలీస్** సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 12.00,2.20,4.55,7.50,9.50	**ఏషియన్** ఎంక్యూబ్ - అత్తాపూర్ 11.00AM & 7.45PM
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30,2.25,7.40,10.30	**బిగ్‌సినిమాస్** - అమీర్‌పేట 11.30,5.00,10.50PM	**ఏషియన్** సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 1.50 & 10.40PM
పివిఆర్ ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 1.35 & 8.00PM	**బిగ్‌సినిమాస్** లియోనియో - శామీర్‌పేట్ 12.00,5.20,10.40PM	**ఏషియన్** లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట 2.30 & 9.20PM
ఐనాక్స్ జివికె మాల్ - బంజారాహిల్స్ 10.35,2.10,5.30,7.45,11.00	**మీరజ్** శాలినీశివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.10,7.50,10.30PM	**ఏషియన్** శ్రీదేవి మాల్ - హన్మకొండ
ఐనాక్స్ ఎంపి మాల్ - కాచిగూడ 10.20,3.05,8.00,10.20	**సినీప్లానెట్** ఎ/సి - కొంపల్లి 11.00AM & 10.25PM	**ఏషియన్** గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్ **ఎస్2** సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్

హిందీ వెర్షన్:

సంతోష్ 70 ఎంఎం - అబిడ్స్
11.30,2.30,6.15,9.15

శ్రీరామా ఎ/సి - బహదూర్‌పుర
11.30,2.30,6.00,9.00

ఇంద్ర స్వప్న మాల్ - బీదర్ | ముక్తా ఎ2 సినిమాస్ - గుల్బర్గా | శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గా | మీరా సినిమా - గుల్బర్గా

A WARNER BROS. PICTURES RELEASE

ఈనెల 24న
బ్రహ్మాండమైన విడుదల



సంధ్య
70 ఎంఎం ఎ/సి
ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	T ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	CINEPRIDE లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట	ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinemas AMEERPET బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్	Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
Cinemas SHAMEERPET లియోనియో - శామీర్‌పేట్	BVK MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి	ASIAN షా షహెన్‌షా ఎ/సి చింతల్
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్	SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి	S2 ఎస్2 సినిమాస్ - వరంగల్
MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	

మరియు మీ అభిమాన థియేటర్లలో

విజయవంతమైన 2వ వారం



సంధ్య
35 ఎంఎం -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.00,6.00,9.00
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 6.00,9.00	SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC సంగీత - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30	కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

PRASADS 11.00,2.00,7.45,10.45
PVR INORBIT MALL మాదాపూర్ - 1.40,10.40
PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.50,4.10
PVR CENTRAL MALL పంజాగుట్ట ఎ/సి - 1.45,10.30
PVR FROUM MALL 11.05,4.20,7.30,10.45
INOX GVK ఎ/సి - 1.35,4.25,10.15
INOX కాచిగూడ ఎ/సి - 4.30,10.30
Cinemas AMEERPET అమీర్‌పేట్ - 4.20,10.20
Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 10.20PM
Cinépolis KUKATPALLY ఎ/సి - కూకట్‌పల్లి 2.15,7.40
Cinépolis CCPL - MALKAJGIRI ఎ/సి - మల్కాజ్‌గిరి 1.35,7.40
Cinépolis ATTAPUR అత్తాపూర్ 10.20,4.20,7.15
ASIAN GPR MULTIPLEX KUKATPALLY ఎ/సి - 10.50,4.30,10.20
ASIAN 10.50,4.30,7.30
ASIAN RADHIKA కాప్రా - 10.50,4.25,10.20
ASIAN CINE SQUARE UPPAL 10.40,1.40,7.40,10.30
Cine Planet 10.35,4.25,7.10
MIRAJ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 10.30,7.40
T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.00
BVK MULTIPLEX L.B.NAGAR 11.00,2.00,10.20
ASIAN హన్మకొండ - 10.40,4.30,10.25
GEETHA ASIAN నిజామాబాద్ - 1.40,4.30,7.40
SVC ఎ/సి - కరీంనగర్ 4.30,10.25
S2 - వరంగల్ 12.10,3.15,6.25,9.40

శ్రీరాములు - మూసాపేట
11.30,2.30,6.30,9.30
సినీటౌన్ - మియాపూర్
11.15,6.15 PM
శివ - దిల్‌సుఖ్‌నగర్
11.15,6.15 PM
షా - హెచ్‌ఎంటి చింతల్
2.15,9.15 PM
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి
11.15,2.15,6.15,9.15
మంజు - సికింద్రాబాద్
11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా
11.00,2.00,6.00,9.00
భుజంగ ఎ/సి - జీడిమెట్ల
11.00,2.00,6.00,9.00
ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్
12.00,3.00,7.00,10.00
శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్
11.00,2.00,6.00,9.00
విష్ణు ఎ/సి - వనస్థలిపురం
11.15,2.15,6.15,9.15

గెలాక్సి ఎ/సి - టోలిచౌకి
11.00,2.00,6.00,9.00
SVసినీస్క్వేర్ - పటాన్‌చెరు
11.00,2.00,6.00,9.00
స్వప్న 70 - కాటేదాన్
11.15,6.00,9.00
వెంకటేశ్వర - మేడ్చల్
11.00,2.00,6.00,9.00
సత్యం ఎ/సి - అమీర్‌పేట్
11.45,2.45,6.45,9.45
శివరంజిని డీలక్స్ - ఇస్నాపూర్
11.00,2.00,6.00,9.00
కళ్యాణి - బోయిన్‌పల్లి
11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం
11.00,2.00,6.00,9.00
లక్ష్మి ఎ/సి - శంషాబాద్
11.30,2.15,6.30,9.15
వెంకటసాయి - కీసర
11.00,2.00,6.00,9.00

విజయవంతమైన 2వ వారం



సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 1.45,8.15
PVR మాదాపూర్ - 11.05,2.10,7.45
PVR బంజారాహిల్స్ - 10.25,4.25
PVR పంజాగుట్ట - 12.00,4.10
PVR 10.35,1.15,7.25,10.15
INOX బంజారాహిల్స్ - 4.25,10.25
INOX కాచిగూడ - 4.30,10.30
Cinemax AMEERPET అమీర్‌పేట్ - 10.20,5.00
Cinemax SHAMEERPET శామీర్‌పేట్ - 2.20,7.50
Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి ఎ/సి - 1.55,7.30
Cinépolis CCPL MALKAJGIRI మల్కాజ్‌గిరి - 11.10,5.00,10.55
Cinépolis ATTAPUR అత్తాపూర్ ఎ/సి - 1.55,7.30
ASIAN MULTIPLEX కూకట్‌పల్లి - 1.40,7.40
ASIAN అత్తాపూర్ ఎ/సి - 1.40,7.20
ASIAN RADHIKA కాప్రా ఎ/సి - 4.40,10.40
ASIAN ఉప్పల్ - 10.50,4.30,10.30
Cine Planet కొంపల్లి - 1.25,4.15,10.15
MIRAJ - దిల్‌సుఖ్‌నగర్ 10.45,5.15
T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
BVK MULTIPLEX L.B.NAGAR ఎ/సి - 2.00,4.40,7.30
ASIAN హన్మకొండ - 1.40,7.40
GEETHA ASIAN నిజామాబాద్ - 1.30,10.20
SVC కరీంనగర్ - 6.15,9.15
S2 వరంగల్ - 12.40,3.45,9.20

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 2.00,4.50,7.40
సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 2.15,9.45
గంగ మల్టీప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15PM
షెహన్ షా 70 ఎ/సి - హెచ్‌ఎంటి చింతల్ 2.30,9.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15
శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
స్వప్న 35 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
విమల్ ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీ కళామందిర్ ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

తెలుగు ప్రేక్షకుల్ని ఫిదా చేస్తున్న BLOCKBUSTER



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 11.30,5.00,8.15
PVR - మాదాపూర్ 1.00,7.25
PVR - బంజారాహిల్స్ 4.00PM
PVR - పంజాగుట్ట 11.00AM, 7.15PM
PVR - కూకట్‌పల్లి 11.00,7.45,10.30
Cinemax AMEERPET ఎ/సి - అమీర్‌పేట్ 7.30PM
Cinépolis KUKATPALLY ఎ/సి - కూకట్‌పల్లి 4.50PM
Cinépolis - మల్కాజ్‌గిరి 4.40PM
Cinépolis ATTAPUR - అత్తాపూర్ 7.35PM
TIVOLI 11.00,10.00PM
Cine Planet - కొంపల్లి 1.50,7.40PM
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.40PM
ASIAN - ఉప్పల్ 1.45,7.45
T ఇసిఐఎల్ - 2.15,9.15
INOX - బంజారాహిల్స్ 2.25,7.25
INOX ఎంపి - కాచిగూడ 4.20PM
ASIAN MULTIPLEX - కూకట్‌పల్లి 7.30PM
ASIAN - అత్తాపూర్ 1.30PM
ASIAN RADHIKA - కాప్రా 1.40,7.30
ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
BVK MULTIPLEX - ఎల్‌బినగర్ 2.00,7.30
Cinetown - మియాపూర్ 2.30PM
ASIAN - హన్మకొండ - 4.50PM
GEETHA ASIAN నిజామాబాద్ - 4.40PM
ఎస్2 సినిమాస్ - 2.05,7.35

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30,6.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ - కరీంనగర్ | SVC దేవి - జనగాం | SVC రామకృష్ణ - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామా - మణుగూరు

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల

నిజామాబాద్
విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్

మెదక్
సీతారామ ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

రంగారెడ్డి
లక్ష్మీ ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి


ఆత్మకూరు మండలంలో మత్తడి పడుతున్న కటాక్షపురం చెరువు


నల్లబెల్లి మండలంలోని కొండాపురంలో వర్షానికి కూలిన ఇల్లు

రూరల్ జిల్లాలో వర్షపాతం వివరాలు

మండలం	ఆదివారం కురిసిన వాన	1వ తేదీ నుంచి 20 వరకు	సాధారణ వర్షపాతం (మి.మీ)
పరకాల	90.2	210.8	273.5
శాయంపేట	161	266.6	284.5
గీసుగొండ	93.4	205.8	244.3
ఆత్మకూరు	152.4	238.2	268.8
దుగ్గొండి	512.2	622.6	272.9
నల్లబెల్లి	192	365.2	280.5
నర్సంపేట	50.7	196.7	291.9
ఖానాపురం	40.2	282.4	304.7
చెన్నారావుపేట	47.8	261.2	277.6
సంగెం	54.4	161.2	217.7
వర్ధన్నపేట	25	116.4	175.9
రాయపర్తి	25.2	181.6	181.7
పర్వతగిరి	25.4	168.2	191.7
నెక్కొండ	32.2	162.2	273.4
మొత్తం	1502.1	3117.7	3539.1

జిల్లాను ముంచెత్తిన వానలు

☞ నిండిన చెరువులు, కుంటలు ☞ ఆనందంలో రైతులు ☞ ఇళ్లు నేలమట్టం, పాడైపోయిన పంటలు

■ ఆంధ్రజ్యోతి, వరంగల్ రూరల్

గత కొన్నిరోజులుగా కురుస్తున్న వర్షాలు ప్రజలను అతలాకుతలం చేస్తున్నాయి. మరోపక్క జిల్లాలోని చెరువులు, కుంటలు మత్తడిపడగా.. కొన్నిచోట్ల అధికంగా కురినవానలతో వాటికి గండ్లుపడ్డాయి. పత్తి, మొక్కజొన్న పంటలకు ఈ వర్షాలు ప్రాణం పోసినట్టు అయింది. దీంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలతో కొన్నిమండలాల్లో ఇళ్లు నేల మట్టమయ్యాయి. దుగ్గొండి, నల్లబెల్లి, శాయంపేట మండలాల్లో భారీవర్షం పడడంతో పలుచెరువులు నిండాయి. దుగ్గొండి మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో చెరువులు మత్తళ్లుపోయడంతో పాటు వాగులు పొంగి పొర్లడంతో రాకపోకలు అంతరాయం ఏర్పడింది. మండల కేంద్రం నుంచి నల్లబెల్లి, ముద్దునూర్, మైసంపల్లి గ్రామాలకు రవాణా నిలిచిపోయింది. తిమ్మంపేటకు చెందిన దండు రవి పెంకుటిల్లు కూలిపోయింది. నల్లబెల్లి మండలంలో కురిసిన భారీవర్షానికి కొండాపురం గ్రామం నీట మునిగిన సంఘటనలో 15ఇల్లుతో పాటు మసీదు పూర్తిగా, మరో 15ఇల్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. తలదాచుకోవడానికి ఇళ్ల లేకపోవడంతో నిర్వాసితులు రేగులగడ్డలో అశ్రయం పొందుతున్నారు. శనిగరం శివారులోని దోపోనిచెర్వు మిట్టతూము సమీపంలోని కట్టకు గండి పడింది. దీంతో నీరు రుద్రగూడెం శివారు ఎర్రకుంటలోకి చేరుకుంటుంది. కాగా, మండలంలో భారీ వర్షానికి దెబ్బ తిన్న ఇళ్లను రెవెన్యూ అధికారులు ఆదివారం పర్యటించి, కూలిపోయిన గృహాలను, నీటమునిగిన పంటనష్టం వివరాలను సేకరించారు. నష్టం జరిగిన ప్రాంతాల్లో రాష్ట్రపౌరసరఫరాల కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రేవూరి ప్రకాశ్ రెడ్డి, నర్సంపేట అర్డీఓ రవి, తహసీల్దార్ రాజేంద్రనాథ్ పర్యటించారు. చెన్నారావుపేట మండలంలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గుర్రాలగండి రాజపల్లెకి చెందిన చెవ్వ రాజు పెంకుటిల్లు కూలిపోయింది.

కటాక్షపురం పెద్ద చెరువు మత్తడి..

● ఆత్మకూరు మండలంలోని కటాక్షపురం పెద్దచెరువు మత్తడి పడుతోంది. దీంతో వద్ద వాహనదారులకు ఇబ్బందులు కలుగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో సీఐ శ్రీనివాస్ పెద్దచెరువును పరిశీలించేందుకు వెళ్లగా వాహనదారుడు అదుపుతప్పి అందులో పడిపోయాడు. వెంటనే పోలీసులు వాహనదారుడిని రక్షించారు. కాగా, మత్తడినీరు గంటగంటకు పెరుగుతోండడంతో వాహనాల రాకపోకలను నిలిపివేసి.. గూడెప్పాడ్‌నుంచి పరకాల మీదుగా ఏటూరునాగారానికి మళ్లించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

దుగ్గొండిలో అధిక వర్షం..

● జిల్లాలో గత కొన్నిరోజులుగా కురుస్తున్న వర్షాలతో చెరువులన్నీ జలకళను సంతరించుకున్నాయి. దుగ్గొండి మండలంలో ఒక్కరోజే 512.2 మి.మీ వర్షం పడడంతో చెరువులు మత్తళ్లు పోశాయి. 19వ తేదీ వరకు దుగ్గొండిలో మొత్తం వర్షం 110.4మి.మీ వర్షపాతం ఉండగా.. ఆదివారం కురిసన వర్షానికి 622.6మిమీలకు చేరింది. సాధారణ వర్షపాతం దుగ్గొండిలో 272.9మిమీ ఉండగా అదనంగా 349.7మిమీ వర్షపాతం నమోదైంది.

నల్లబెల్లి మండలంలో 192 మి.మీ, శాయంపేటలో 161 గీసుగొండలో 93.4, పరకాలలో 90.2, సంగెంలో 54.4, నర్సంపేటలో 50.7మి.మీ కురిసింది. చెన్నారావుపేటలో 47.8మి.మీ, ఖానాపూర్‌లో 40.2, నెక్కొండలో 32.2, పర్వతగిరిలో 25.4, రాయపర్తిలో 25.2, వర్ధన్నపేటలో 25మి.మీ వర్షపాతం నమోదు అయ్యింది. జిల్లాలో శనివారం వరకు 1615.6 మి.మీ వర్షపాతం మోదుకాగా.. ఆదివారం ఒక్కరోజే జిల్లా వ్యాప్తంగా 1502.1 మి.మీ వర్షపాతం నమోదు కావడం విశేషం. జిల్లాలో సాధారణ వర్షపాతం 3539.1 మి.మీఉండగా ఆదివారం నాటికి 3117.7 మి.మీ వర్షం నమోదైంది.

• చలివాగు ప్రాజెక్టు మత్తడి..

శాయంపేట : మండలంలోని జోగంపల్లి శివారు చలివాగు ప్రాజెక్టు భారీ వర్షానికి నిండుకుండలా మారింది. ప్రాజెక్టులో 20ఫీట్లకు నీటిమట్టం చేరడంతో 3ఫీట్ల ఎత్తుతో మత్తడి పోస్తోంది. దీంతో జోగంపల్లి-కొప్పుల గ్రామాల మధ్య ఉన్న లోలెవల్ వంతెనపై నుంచి మత్తడి నీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. పెద్దకోడెపాక శివారులో చలివాగు ప్రాజెక్టు ఎడమకాల్వ వరద తాకిడికి దెబ్బతింది. శాయంపేటలోలో దూదిపాల పాపిరెడ్డి ఇంటి వెనుకాల ఉన్న ప్రహరీ పూర్తిగా కూలింది.

● **ఖానాపురం :** జిల్లాలోనే ప్రధాన జలాశమైన పాకాల సరస్సు ఆదివారం నాటికి 20.9 అడుగులకు చేరుకుంది. గత కొన్నిరోజులుగా కురుస్తున్న వర్షాలతో సరస్సులోకి వరదనీరు ఉధృతంగా రావడంతో సరస్సు నీటిమట్టం పెరుగుతూ వస్తోంది. సరస్సు పూర్తి సామర్థ్యం 30 అడుగలుకాగా.. మరో రెండు అడుగుల నీరువస్తే ఖరీఫ్‌కు పూర్తిస్థాయిలో సాగునీరందుతుందని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.


మత్తడి పోస్తున్న చలివాగు ప్రాజెక్టు

వరదలో చిక్కుకున్న ఆత్మకూరు కార్మికులు

• శనివారం అర్ధరాత్రి కాపాడిన ములుగు పోలీసులు

• మహ్మద్‌గౌస్‌పల్లి-సాధిరెడ్డిపల్లి గ్రామాల మధ్య సంఘటన


రక్షించిన భవన నిర్మాణ కార్మికులతో డీఎస్పీ దక్షిణామూర్తి, ఎస్సై ఓదెల

ములుగు (జయశంకర్ జిల్లా) : మండలంలోని మహ్మద్‌గౌస్‌పల్లి, నల్లబెల్లి మండల పరిధిలో ఉన్న సాధిరెడ్డిపల్లి గ్రామాల మధ్య వాగులో శనివారం రాత్రి నలుగురు భవన నిర్మాణ కార్మికులు చిక్కుకున్నారు. వీరిని ములుగు డీఎస్పీ కె.దక్షిణామూర్తి, ఎస్సై ఓదెల వెంకటేష్ స్థానికుల సహాయంతో కాపాడారు. వరంగల్ రూరల్ జిల్లా ఆత్మకూరుకు చెందిన పరకాల తిరుపతి, బయ్య సురేష్, జిల్లెల సంపత్, బొల్ల రవీందర్ భవన నిర్మాణ కార్మికులుగా పని చేస్తున్నారు. నల్లబెల్లి మండలంలోని రేలకుంటలో ఓ ఇంటి నిర్మాణ పనులు ముగించుకొని సాయంత్రం తిరుగు ప్రయాణమయ్యారు. కాలినడకన వస్తున్న వీరు సాధిరెడ్డిపల్లి వాగును దాటే క్రమంలో వరదలో చిక్కుకున్నారు. ఎటూవెళ్లలేని పరిస్థితిలో కాపాడాలంటూ కేకలువేశారు. సాయంత్రం 6గంటల ప్రాంతంలో వీరిని గుర్తించిన స్థానికులు వెంటనే ములుగు పోలీసులకు సమాచారం అందించారు. డీఎస్పీ దక్షిణామూర్తి, ఎస్సై వెంకటేష్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఒడ్డుకు సుమారు 200లమీటర్ల దూరంలో ఆనలుగురు ఉండడం, ఎగువప్రాంతం నుంచి భారీ వరద ముంచెత్తుతుండటంతో సర్వత్రా ఆందోళన నెలకొంది. రాత్రి 11.30గంటల సమయంలో గజ ఈతగాళ్ల సహకారం తీసుకున్న పోలీసులు తాళ్ల సహాయంతో వారిని బయటకు తీసుకువచ్చారు. అనంతరం ఎస్సై జీపులో ఆత్మకూరుకు తరలించారు. ప్రమాద విషయం తెలుసుకొని వెంటనే స్పందించిన ములుగు పోలీసులకు బాధితులతో పాటు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.